Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

WANTED
Office Assistant-1
Jr. Accountant-1
For an Audit Firm
at Seethammadhara
Call : 95334 94102

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 122 విశాఖపట్నం, 20 ఫిబ్రవరి 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## కేజీహెచ్‌లో ఆధునిక వసతులతో మరొక పిల్లల వార్డు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కింగ్ జార్జి ఆసుపత్రిలో ఆధునిక వసతులతో మరొక ఐసీయూ పిల్లల వార్డును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇప్పటికే అక్కడ వార్డు కన్వర్షన్ పనులు చేపట్టింది. ఆయా పనులను పరిశీలించేందుకు వెళ్లిన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున అధికారులు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. నవజాత శిశు అత్యవసర వైద్య విభాగంలో చేపట్టిన పునఃనిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ఆధునిక మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కెజిహెచ్ ఆసుపత్రిలో చేపడుతున్న నవజాత శిశు అత్యవసర వైద్య విభాగం పునఃనిర్మాణ పనులు, పిల్లల వార్డు, పరిసర ప్రాంతాలతో పాటు తాగునీరు తదితర ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు.

నవజాత శిశు అత్యవసర వైద్య విభాగం వార్డును ఐసీయూ వార్డుగా కన్వర్షన్ చేయటంలో భాగంగా చేపడుతున్న నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా పనులు చేపట్టాలన్నారు. ఈ వార్డుతో పాటు

(మిగతా 2లో)

## రాజశ్యామల అమ్మవారి అంశ నాలో వుంది : స్వామీజీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వేల సంవత్సరాల చరిత్ర లేకపోయినా రాజశ్యామల అమ్మవారి అనుగ్రహంతో ఉద్భవించిన పీఠం విశాఖ శారదా పీఠమని స్వరూపానందేంద్ర స్వామి పేర్కొన్నారు. పీఠానికి జ్ఞాన పరంపర ఉందని, పరమ గురువులు సచ్చిదానందేంద్ర స్వామివారి సంస్కృత గ్రంధాలను ఆక్స్‌ఫర్డ్ సంస్థ ప్రచారం చేస్తోందని స్పష్టం చేసారు. ఈ కారణంగానే తమ పీఠం వారసత్వపు హక్కుగా వచ్చిన ఆస్తి కన్నా గొప్పదని వివరించారు. విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవాలు సోమవారంతో ముగిసాయి. ఐదు రోజులపాటు సాగిన రాజశ్యామల యాగం మహా పూర్ణాహుతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పీఠం అనుసరించే రాజశ్యామల అమ్మవారి ఉపాసనా విధానం గురించి వివరించారు. యావత్ భారతావనిలో రాజశ్యామల గురించి శోధిస్తే గూగుల్ సంస్థ సైతం విశాఖ శారదాపీఠాన్ని చూపిస్తుందని తెలిపారు. రాజశ్యామలా అమ్మవారు ఎవరికీ తెలియని నిగూఢమైన ఉపాసన దేవత అని చెప్పారు. పూర్వకాలంలో రాజులు కఠినతరమైన నిష్టతో రాజశ్యామల యాగం చేసి యుద్ధాలకు వెళ్ళేవారని అన్నారు. అటువంటి ఆచార విచారాలు కుదరని కారణంగా రాజశ్యామల ఆరాధనకు అంతా దూరమయ్యారని పేర్కొన్నారు. మరుగున పడిన రాజశ్యామల ఉపాసనా విధానాన్ని తెరమీదకు తీసుకొచ్చింది, కీర్తించింది తమ పీఠమేనని స్పష్టం చేసారు. అమ్మవారి ఉపాసనా బలంతో దివ్యమైన శక్తి కలిగిన హృదయం పొందానని చెప్పారు. రాజశ్యామల ప్రచారానికే తాను జన్మించానని, నా ధ్యాస - శ్వాస అమ్మవారేనని తెలిపారు. దైవిక, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో విశాఖ శారదాపీఠం పేరు గడించిందంటే అమ్మవారి కృప మాత్రమేనని స్పష్టం చేసారు.

(మిగతా 2లో)

## కూర్మన్నపాలెంలో మహారాజా బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 25 వ వసంతంలో అడుగిడిన శుభ సందర్భం లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అనుమతితో మహారాజా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ 8 వ శాఖను ఈ రోజు కూర్మన్నపాలెం లో మాజీ కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగి రెడ్డి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు ముఖ్యముగా కూర్మన్నపాలెం, దువ్వాడ, రాజీవ్ నగర్, స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్, మరియు సామాన్య ప్రజలందరికి బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తీసుకురావటం జరిగింది. మహారాజాబ్యాంక్ లో నూతనంగా "యువ డిపాజిట్ పధకం" 25 సం॥లోపు వారి కొరకు ప్రారంభించడం జరిగినది. యువతకు బ్యాంకింగ్ రంగం మరియు ఆర్థిక విధానాలపై అవగాహన, ఆర్థిక క్రమశిక్షణ పెంపొందిచుట కొరకు ఈ డిపాజిట్ పథకం ఉద్దేశించ బడినది. ఈ డిపాజిట్ పథకం ద్వారా సీనియర్ సిటిజన్స్ కి ఇచ్చే ప్రాధాన్యత మరియు అధిక వడ్డీ 0.50% "యువ డిపాజిట్" దారులకు కూడా లభించును. ఆర్‌బీఐ- డీఐసీజీసీ ద్వారా ప్రతీ ఖాతాదారునకు 5 లక్షల రూపాయల వరకూ

(మిగతా 2లో)

## మన కూటమి అధికారంలోకి వస్తోంది



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారు. మరి కూటమి అధికారంలోకి వస్తోంది అని జరిసిన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. దిగువ స్థాయి నుంచి మరి బలాన్ని సద్వినియోగపరచుకొంటూ కూటమిని గెలుపు దిశగా తీసుకువెళ్ళేందుకు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలి అన్నాడు.

వ్యక్తిగతంగా నా

(మిగతా 2లో)

## 10 కోట్ల మందికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బీజేపీ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. విష్ణుకుమార్ రాజు చేతుల మీదుగా ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన పథకం కింద మంజూరైన 75 మందికి గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు అందజేశారు.

సీతమ్మధారలో గల బీజేపీ ఉత్తర నియోజక వర్గ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ప్రధాన మంత్రి ఉజ్వల యోజన 2.0

(మిగతా 2లో)

## ఏయూను సందర్శించిన యూరోపియన్ కమీషన్ సభ్యులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని యూరోపియన్ కమీషన్ సభ్యులు సోమవారం సందర్శించారు. ముందుగా ఏయూలో యూరోపియన్ కమీషన్ సహకారంతో మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగంలో నిర్వహిస్తున్న పరిశోధన ప్రాజెక్టుల ప్రగతి, పరితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సెయిన్ లోని ఒవిడో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జోస్ అకునా, సైప్రస్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జార్జియోస్ జార్జియో, గ్రీస్‌లోని అర్కిపెలోగోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెరైన్ కన్జర్వేషన్‌కు చెందిన డాక్టర్ బిట్రీజ్ టింటోర్‌లు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూలో ఏర్పాటు చేసిన మెరైన్ మోనిటరింగ్ లాబరేటరీ ఎంతో అత్యుత్తమ

(మిగతా 2లో)

## ఉత్తరాంధ్ర ఊపు అదిరిపోయింది



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ఊపు అదిరిపోయింది. గత నాలుగేళ్ల 10 నెలలుగా ప్రజల జీవితాలతో జగన్ ఓ ఆట ఆడారు. రెండు నెలల్లో ప్రజలు జగన్ ను ఫుట్ బాల్ ఆడుకుంటారు.

పోరాటాల, పౌరుషాల గడ్డ ఉత్తరాంధ్ర. ఏపీకే కాదు.. దేశానికే సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖ. ప్రశాంతంగా ఉంటే నగరం, ప్రశాంత వాతావరణం ఉండే ప్రాంతం విశాఖ. ఏపీ ఆర్థిక రాజధాని విశాఖ. జగన్ రెడ్డి పాలనలో విశాఖను విషాద పట్టణంగా మార్చారు.

జగన్ బకాసురుడు, ఐరెన్ లెగ్. ఎప్పుడైతే విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటించారో అప్పటి నుంచి బాయిలర్లు పేలుతున్నాయి. ఇక్కడ ఉన్న ఎల్జీ పాలిమర్స్ లో గ్యాస్ లీకేజ జగన్ ఐరెన్ లెగ్ మహిమే.

జగన్ పాలనలో రోజుకో మర్డర్, కిడ్నాప్, భూకబ్జా జరుగుతోంది. వైకాపా నాయకులకు మన ఇల్లు నచ్చితే దానిని కూడా లాక్కునే పరిస్థితి. పార్టీ సొంత ఎంపీ భార్య, కొడుకుని కిడ్నాప్ చేశారంటే మన పరిస్థితి ఏమిటి? వైకాపా భూకబ్జాలకు సహకరించడం లేదని ఎమ్మార్వో రమణయ్యను హత్య చేశారు. సింహాద్రి అప్పన్న ఉన్న ప్రాంతం విశాఖ. ఇంత పవిత్రమైన భూమిపై నేను మాట్లాడటం నా అదృష్టంగా భావిస్తున్నా. జగన్ పదేపదే సిద్ధం అంటున్నారు. నిన్న కూడా రాప్తాడుకు వెళితే వైకాపా నాయకులు, కార్యకర్తలు తాము సిద్ధంగా లేమని చెబుతున్నారు. ఏకంగా సభ తుస్సుముంది. ఖాళీగా ఉన్న కుర్చీలు ఫోటోలు తీస్తుంటే అక్కడున్న మీడియా మిత్రుడు ఫోటోలు తీస్తుంటే వైకాపా రౌడీలు దాడిచేశారు. ఎక్కడైనా ముఖ్యమంత్రి సభకు వెళితే చేసిన మంచి పనులు చెప్పుకుంటారు. ఈ ముఖ్యమంత్రి మాత్రం గంటసేపు చంద్రబాబు పేరు జపం చేస్తున్నారు. 100 సార్లు చంద్రబాబు పేరు పలికారు. దానిని బట్టి ఈయన పీకిం దేమీ లేదని అర్థమవుతోంది. కలలో కూడా చంద్రబాబే కనిపిస్తున్నారు.

పెత్తందారుకు సైకిల్, గ్లాస్, ఫ్యాన్ గురించి మాట్లాడారు. సైకిల్, గ్లాస్ విలువ పెత్తందారుకు అర్థంకాదు. సైకిల్ పేదవాడి చైతన్య రథం. గ్లాస్ లో సామాన్యుడు టీ తాగుతారు. జగన్ బంగారు, వెండి గ్లాస్ లో టీ తాగుతారేమో. ఇవాళ ఫ్యాన్ రెక్కలు విరిగిపోయాయి. దీనిని చెత్తబుట్టలో పడేయటమే మంచిది.

రైతు ఆత్మహత్యలకు ఫ్యాన్ ఉపయోగపడింది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 2వ స్థానం, రైతు ఆత్మహత్యల్లో 3 వ స్థానంలో రాష్ట్రం నిలిచింది. యువకులు ఆత్మహత్య చేసుకునేందుకు ఈ ఫ్యాన్ ఉపయోగపడుతోంది.

2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, మెగా డీఎస్సీ, గ్రూప్-1,2 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి మోసం చేశారు. 6500కానిస్టేబుల్ భర్తీ చేస్తామని చెప్పారు. లక్షలు ఖర్చుపెట్టి కోచింగ్ లు తీసుకుంటున్నారు. కానిస్టేబుల్ పరీక్ష కోచింగ్ కోసం 2 లక్షలు ఖర్చుపెట్టినట్లు ఓ తల్లి నాకు చెప్పింది.

నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తీసుకువచ్చిందీ ప్రభుత్వం. భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్య చేసుకునేందుకు ఈ ఫ్యాన్ ఉపయోగపడుతోంది. ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేశారు. మెరుగైన పాలసీ తీసుకువస్తానన్నాడు. నాడు వెయ్యి రూపాయలు ఉన్న ట్రాక్టర్ ఇసుక.. నేడు 5వేలకు చేరింది. ఎవరికీ పనులు దొరకడంలేదు.

అప్పులు తీర్చే మార్గం లేక వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు అదే ఫ్యాన్ కు ఉరేసుకుంటున్నారు. చేనేత కార్మికులు, చిన్న చిన్న కాంట్రాక్టర్లు కూడా ఈ ఫ్యాన్ కు ఉరేసుకుని చనిపోతున్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో 35 వేల మంది ఫ్యాన్ కు ఉరేసుకుని చనిపోయారు. అందుకే ఫ్యాన్ రెక్కలు విరిచి చెత్తబుట్టలో పడేయాలి. వచ్చే రెండు నెలల్లో మనకు ఆ అవకాశం రాబోతోంది.

నేను పాదయాత్రలో చంద్రబాబు చేసిన అభివృద్ధిపై సెల్ఫీలు దిగాను. ఆనాడే జగన్ కు ఛాలెంజ్ చేశా. సంక్షేమం,


(మిగతా 2లో)

## మిలాన్ కార్యక్రమం ఏర్పాట్లపై నిరంతర పరిశీలన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా జరుగుచున్న మిలాన్ 2024 కార్య క్రమాలలో ఎటువంటి ఆటంకాలు, అవాంతరాలు కలగకుండా నిరంతరం పరిశీలిస్తూ పర్యవేక్షించాలని అధికారులను జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ తో కలిసి ఆర్.కె. బీచ్ రోడ్ లో మిలాన్ 2024 -కమిషనర్ ముందుగా బీచ్ రోడ్ విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్ నుండి నోవాటల్ పరిసర ప్రాంతాల వరకు సందర్శించి, మిలాన్ ప్రధాన వేదిక వద్ద ఏర్పాట్లను, సందర్శకుల కోసం ఏర్పాటుచేసిన గ్యాలరీలను పరిశీలించారు. నేటి నుండి మిలన్ కార్యక్రమాలు జరుగుతున్నందున సందర్శకులు అధిక సంఖ్యలో బీచ్ ప్రాంతాలకు వస్తారని, ఏర్పాట్లలో ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, బీచ్ నందు పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని,

(మిగతా 2లో)



## సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఆర్టీసి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా సెయింట్ జోసెఫ్ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైజీ తెలిపారు. దాదాపు 30 మంది పైగా విద్యార్థులు "రహదారి భద్రత- పౌరుల బాధ్యత" అనే అంశం మీద తెలుగు,హిందీ ,ఆంగ్ల భాషల్లో వ్యాసాలు రాసారని భాషా విభాగ అధ్యక్షులు డాక్టర్ పీకే జయలక్ష్మి తెలిపారు. ఉషశ్రీ, శ్రావ్య, చంద్రిక, సంతోషి,నందిని,అఖిల, దియా పాల్ విజేత లుగా నిలిచారు. విజేతలకి ఏపీఎస్ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ ఉజ్వల, కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా ప్రమాణ పత్రాలు, బహుమతులు అందజేశారు. విజేతలని ఉజ్వల అభినందించారు.

## స్పందన అర్జీల సమాధానం సంతృప్తి స్థాయిలో వుండాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో సమర్పించే దరఖాస్తులు, ఫిర్యాదులకు తెలిపే సమాధానాలు సంతృప్త స్థాయిలో వుండాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ అర్జీలను వీలైనంత వేగంగా పరిష్కరించాలన్నారు. త్రిప్పి పంపే దరఖాస్తు లేదా ఫిర్యాదుపై ముక్తసరిగాకాకుండా తిరస్కరణ గూర్చి వివరంగా తెలియజేయాలన్నారు. కలెక్టరుతో పాటు జాయింట్ కలెట్టరు ఎమ్.జాహ్నవి, అసిస్టెంట్ కాకుండా కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, భూసర్వే సహాయ సంచాలకులు ఎస్.గోపాలరాజ దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సి.ఈ.ఓ. పోలినాయుడు, డిఎంఅండ్ హెచ్ఒ డాక్టర్ ఏ.హేమంత్, జిల్లా పంచాయితీ అధికారి ఆర్. శిరీషారాణి, జిల్లా ట్రజరీ అధికారి వి.లక్ష్మి సభాషిణి, బి.జె.ఆర్. సుజల స్రవంతి ఎస్.డి.సి. కె.రమామణి, సి.పి.వో. జి.రామారావు, విద్యుత్ శాఖ ఈ.ఈ. రాజశేఖర్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డుమా పి.డి. ఈ.సందీప్, పి.ఆర్.ఈఈ వీరునాయుడు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పి.డి. అనంతలక్ష్మి, సంక్షేమ శాఖ డిడిలు కె.రాజెశ్వరి, అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

మంగళవారం 20-02-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
మాఘ మాసం

| | |
|---|---|
| తిథి | : ప. ఏకాదశి ప. 12.01 |
| నక్షత్రం | : ఆరుద్ర ప. 02.18 |
| వర్జ్యం | : రా. 02.54 ల 04.35 |

## దేవాలయాలు మరింత శక్తివంతం కావాలి



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): దేవాలయాల్లో జరిగే కార్యక్రమాలకు గ్రామంలోని అందరూ పాల్గొనేలా చూడాలని, దేవాలయం కళకళలాడుతూ ఉంటేనే గ్రామం కళకళలాడుతూ ఉంటుందని,దేవాలయాలు శక్తి కేంద్రాలు గా పనిచేస్తాయని "సమరసతా సేవా ఫౌండేషన్ " యలమంచిలి ఖండ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు.రాంబిల్లి మండల పెదకలవలాపల్లిలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామ కమిటీ సమావేశం జరిపి ఆ సమావేశంలో కొత్తవారిని కమిటీలోకి తీసుకోవాలని,దేవాలయాలు మరింత శక్తివంతంగా తయారు కావాలని అందుకు గాను వారం వారం భజన ,ప్రతీ పౌర్ణమి రోజు ఎక్కువ సంఖ్యతో సామూహిక హారతి నిర్వహించాలని,అందరిని భాగస్వాముగా చేర్చి జరుపుకోవాలన్నారు.అందరిలో దైవభక్తి కలిగాలని ,అప్పుడే చెడు ఆలోచనలకు అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి ఖండ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు, మండల మహిళా కన్వీనర్ యలమంచిలి వెంకటలక్ష్మి, అప్పలకొండ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

### కేజీహెచ్ లో ఆధునిక వసతులతో మరొక పిల్లల వార్డు

పిల్లల వార్డుకు అవసరమైన అన్ని వైద్య పరికరాలను సిద్ధం చేయాలని, అవసరమైతే మరిన్ని నిధులను వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా విభాగాల్లో ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని,తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులతో పాటు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలని వైద్యులకు సూచించారు.

చిన్నారికి అవసరమైన వైద్యాన్ని అందిస్తాం : జిల్లా కలెక్టర్

కేజీహెచ్ సందర్శనలో భాగంగా అక్కడ ఉన్న రోగులతో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున మాట్లాడారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యం, వసతులపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చింతపల్లి మండలం లంబసింగి గ్రామానికి చెందిన మారిన సత్యవతి తన ఏడాది కుమార్తె అయిన గౌరీశ్రీకి పుట్టుకతోనే కాళ్ళు, చేతులు లేవని తన బిడ్డను ఆదుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన చిన్నారికి అవసరమైన పూర్తి వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అశోక్ కుమార్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. బుచ్చి రాజు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ డీఏ నాయుడు, ఇతర విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ శారదాపీఠం పరంపర వారసత్వపు ఆస్తి లాంటిది కాదు

దైనందిన జీవితంలో రాజశ్యామల ఉపాసన కోసం ఎంత సమయం కేటాయిస్తామో పీఠంలో ఎవరినడిగినా చెబుతారని చెప్పారు. పీఠం ద్వారా ఎంతోమంది అమ్మవారి మహిమలకు పాత్రులయ్యారని, ముఖ్యమంత్రులు కూడా కాగలిగారని వివరించారు. తాను కాషాయం కట్టిన సాధారణ సన్యాసిని కాదని, అమ్మవారి అనుగ్రహంతో అనేక ధర్మ పోరాటాలు సాగించిన కీర్తి పొందగలిగానని అన్నారు. ఈ క్రమంలో కొందరు దుర్మార్గపు మనస్తత్వంతో విశాఖ శారదాపీఠాన్ని చిదిమేయాలని చూసినా అమ్మవారి కృపతో అది సాధ్యం కాలేదని చెప్పారు.

**రాజశ్యామల గద్యం ఆవిష్కరణ**

విశేష హెూమాలు, విశిష్ట కళ్యాణాలు, పారాయణ మహాయజ్ఞాల నడుమ విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాలు శాస్త్రోక్తంగా సాగాయి. చివరి రోజున మహిషాసురమర్ధిని అవతారంలో రాజశ్యామల అమ్మవారిని అలంకరించారు. అలంకరణకు హారతులిచ్చి పూజలు చేసారు. తొలుత వార్షిక హెూమాలకు స్వయంజ్యోతి మండపంలో పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం యాగశాలలో మహారుద్ర సహిత రాజశ్యామల యాగానికి మహా పూర్ణాహుతి జరిగింది. రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మహా మహెూపాధ్యాయ డాక్టర్ గొల్లపల్లి శ్రీరామకృష్ణ శర్మ రచించిన రాజశ్యామల గద్యాన్ని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు ఆవిష్కరించారు. ప్రవచన కర్త విభీషణ శర్మను విశాఖ శారదాపీఠం ప్రవచన విశారద బిరుదును ప్రదానం చేసింది. పండిత ప్రముఖులు ముష్టి భీమశంకర శాస్త్రి, ముష్టి పురుషోత్తమ శర్మ, మాక్కామల సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, దేవాదాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ తదితరులను పీఠం దుశ్శాలువతో సత్కరించారు.

### కూర్మన్నపాలెంలో మహారాజా బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

ఇన్స్యూరెన్స్ గారంటీ కలదు. ముఖ్యంగా సహకార రంగంలో వున్న "మహారాజా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్" సేవలు నూతనంగా గృహములు నిర్మించుకొనుటకు, పునః నిర్మాణం కొరకు, సూక్ష్మ, చిన్నవ్యాపారసంస్థలు, చిరు వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఋణములు పొందవచ్చును. కుటుంబ అవసరాల కొరకు బంగారు ఆభరణములపై మరియు పిల్లల పైచదువుల నిమిత్తం తక్కువ వడ్డీతో త్వరితగతిన ఋణములు పొందవచ్చును. లాకర్ సదుపాయం, RTGS/NEFT మరియు మొబైల్ బ్యాంకింగ్, డెబిట్ కార్డులు, IMPS మొదలగు సదుపాయములు కలవు. ఖాతాదారులు అధునాతన డిజిటల్ సేవలైన గూగుల్ ప్లే స్టోరేజ్ మరియు యాపిల్ యాప్ స్టోర్‌లో "మహారాజా బ్యాక్ మొబైల్ యాప్" డౌన్లోడ్ చేసుకొని నగదు బదిలీలు తెలుసుకో వచ్చును మరియు బ్యాంక్ ఖాతాదారుల ఖాతాలు, డిపాజిట్లు, ఋణముల యొక్క వివరములను చూసుకోవచ్చును.

ప్రస్తుతం మహారాజా బ్యాంకు ప్రధాన కార్యాలయము ద్వారకానగర్, గాజువాక, బుచ్చిరాజుపాలెం, మధురవాడ, ఎం.వి.పి. కోలనీ, సుజాత నగర్, మరియు కాకినాడ భానుగుడి జంక్షన్ శాఖలను ప్రారంభించి ఇప్పటి వరకూ 7 శాఖలతో, 10 మంది డైరెక్టర్లుతో, ఆరుగురు సభ్యుల బోర్డు ఆఫ్ మేనేజ్ మెంట్, లీగల్ అడ్వైజర్లు, ఆడిట్ సలహాదారులు, మరియు 90 మంది సిబ్బందితో మహారాజా బ్యాంక్ అభివృద్ధి చెందుతూ వున్నది. మహారాజా బ్యాంకుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు "అనకాపల్లి" మరియు "తుని" 2 కొత్త శాఖలు ప్రారంభించుట కొరకు అనుమతిని జారీచేసియున్నారు. ప్రస్తుతము డిపాజిట్లు రూ.261 కోట్లు, ఋణములు రూ.186 కోట్లుతో రూ.450 కోట్లు వ్యాపారం, బ్యాంకు నికర విలువ రూ.25 కోట్లు కలిగివున్నవని బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.ఆర్.కె. రాజు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పెద్దలు వైజాగ్ స్టీల్ ప్లాంట్ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.యస్.యన్. రాజుని మరియు వైజాగ్ ప్రొఫైల్స్ సంస్థ డైరెక్టర్ శ్రీ వీరమాచినేని వెంకట కృష్ణా రావు గార్లను ఘనముగా సత్కారం చేసినారు. కూర్మన్నపాలెంశాఖ ప్రారంభోత్సవానికి గౌరవ అతిథులుగా ప్రముఖులు జిల్లా సహకారశాఖ అధికారిణి టి. ప్రవీణా, గాజువాక మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాస రావు, మాజీ శాసన సభ్యులు పి. విష్ణు కుమార్ రాజు, ఎం.యల్.సి. పి. రఘు వర్మ, పైడా విద్యాసంస్థల అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె. రాజు, గాయత్రీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, జగిత్యాల, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి. శ్రీనివాస్, పశ్చిమ గోదావరి జిల్లా డి.సి.సి.బి, మాజీ చైర్మన్ మరియు అధ్యక్షులు ఆకుల బోర్డ్స్ లిమిటెడ్, తణుకుఏ.జి.వి.వి. సత్యనారాయణ, విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్ర రావు, కనక మహాలక్ష్మీ కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్, కె. రాంబాబు తణుకు, వాణి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ యం. వెంకట రత్నం, హిందూస్థాన్ షిప్ యార్డ్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ కె. శ్రీనివాసరెడ్డి, కె. కామేశ్వరరావు, శ్రీ దామా సుబ్బారావు గారు, శ్రీ యల్. కోటేశ్వర రావు, కార్పొరేటర్, వైజాగ్ స్టీల్ ప్లాంట్, ఎంప్లాయిస్ పి. రామ రాజు, సుబ్బ రాజు, స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్, మరియు ప్రజాప్రతినిధులు, ఆడిటర్లు హాజరైనారు. నూతన శాఖలను ఆశీర్వదించాలని వాటాదారులకు, ఖాతాదారులకు మరియూ శ్రేయోభిలాషులకు బ్యాంక్ చైర్మన్ వ్యవస్థాపక అధ్యక్షులు యం. రామకృష్ణంరాజు, కార్యవర్గ సభ్యులు, జనరల్ మేనేజర్ యస్.యస్. సత్యనారాయణ కోరుచున్నారు. ఈ సందర్భముగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులకు, కో ఆపరేటివ్ అధికారులకు, పత్రికా ప్రతినిధులకు ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెలియజేసినారు.

### మన కూటమి అధికారంలోకి వస్తోంది

గెలుపు గురించి కాదు.. సమష్టి గెలుపు కోసమ తొలి నుంచీ నా వ్యూహం, అడుగులు ఉంటున్నాయని తడిపారు. విశాఖపట్నం చేరుకున్న పవన్ కళ్యాణ్ తొలుత మర్యాదపూర్వకంగా పార్టీ నాయకులు కొణతాల రామకృష్ణ ఇంటికి వెళ్లారు. దాదాపు గంటపాటు వారిద్దరూ పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల్లో అనుసరించే విధానాలపై చర్చించారు. అనంతరం విశాఖపట్నం అరకాపల్లి నియోజక వర్గాలకు చెందిన పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అయ్యాడు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు పాల్గొన్నారు. సోమవారం విదయం ఉమ్మడి జిల్లా నాయకులతో ముఖాముఖీ టీటీలు నిర్వహించారు. వీర మహిళ విభాగం ప్రాంతీయ సమన్వయకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు నాయకులతో పలు విషయాలు పంచుకున్నారు. ఇనసిన కోసం తపించి పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం కల్పించే భాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. 2019 తరవాత పార్టీ బలంగా నిలిచేందుకు దేవాడపఢ్డ నాయకులకు అండగా ఉంటానని చెప్పారు. ప్రజారాజ్యం సమయంలో ఉన్న ఒక చిన్న పరిచయంతో ఒక నాయకుడికి 2014 తరవాత టీటీడీ సభ్యుడిగా రెండు పర్యాయాలు పదవి ఇప్పించగలిగాను .. అప్పటికి ఆయన మెన పార్టీలోకి రాలేదని ఉదహరిస్తూ జనసేన కోసం నిలిచిన ఎవర్ని విస్మరిండిది లేదు అన్నాడు. ఇప్పటి ఎన్నికల్లో స్థానాలు మాత్రమే కాకుండా, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చిచ్చే అవకాశాలూ దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో కావచ్చు. పి.ఏ.సి.ఎస్.లో, ఇతర కీలక నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానాలు మనకు దక్కుతాయి. తద్వారా అందరనీ బలోపేతం చేసి ముందుకు వెళ్లామని తెలిపారు. మూడింట ఒక వంతు పదవులు దక్కించుకుండా అన్నాడు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సుస్థిర పాలని ఆవసరమనీ, అప్పుడే అభివృద్ధి సాధ్యమనీ.. అలాంటి సుస్థిర పాలని మన కూటమ్ అందించగలదని ఆర్థిక నిపుణులు, పారిశ్రామికవేత్తలు స్పష్టంగా చెపుతున్నారని తెలిపారు. ఇటీవల తనను కలిసిన పాతశ్రామికవేత్తలు చెప్పిన విషయాలను పంచుకున్నారు.

**పార్టీ నిధికి రూ.10 కోట్లు అందించనున్న పవన్ కళ్యాణ్**

కూటమి నిర్ణయం అని ప్రధానంగా రాష్ట్ర ప్రయోజనాలను సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని చేసిందేనని చెప్పారు. వ్యక్తిగతంగా నా ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోను సమంగా నిలిచి ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తాను అన్నాడు. పార్టీ బలోపేతం... పార్టీ విజ్ఞాన ఎన్నికల నిర్వహణ కోసం రూ. 10 కోట్లు తన స్వార్జితాన్ని విధిగా ఇవ్వనున్నట్లు ఈ సమావేశంలో ప్రకటించారు.

### 10 కోట్ల మందికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు

పథకం కింద 9.59 కోట్ల మంది ప్రజలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు కింద సిలిండర్, గ్యాస్ స్టవ్ అందజేశారు అని తెలిపారు. రెండో దశ కింద కనెక్షన్లు ఇస్తున్నారు. ఉత్తర నియోజక వర్గంలో 150 మంది లబ్ధిదారులు వున్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి టార్గెట్ 400 స్థానాలు సాధించాలి అని ప్రధాని దిశా నిర్దేశనం చేశారు. రెండు నెలల్లో ఎన్నికలు వున్నాయి ఏ పి లో అభివృద్ధి అధోగతి పట్టింది, జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. మద్య నిషేధం విధించిన తరువాతనే ఓటు అడుగుతాను అని ఇప్పుడు సిద్ధం అంటున్నారు. జగన్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు. రాష్ట్రంలో 8 సార్లు విద్యుత్ బిల్లులు పెంచారు.

లిక్కర్ స్కాం ద్వారా సొమ్ము జగన్ జేబుల్లోకి వెళ్తుంది. నాసిరకం మద్యం వల్ల మందు బాబులు అనారోగ్యం పాలు అవుతున్నారు. మూడు లక్షల మంది నిరుద్యోగులు వున్నారు. ఏ పి కి పరిశ్రమలు రాక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు ఉపాధి కోసం వలసలు పోతున్నారు. తల్లి, చెల్లి దూరం చేసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. దేశంలో ప్రజలకు ఉచిత బియ్యం పథకం మరో ఐదేళ్లు పొడిగించారు. జగన్ వచ్చాక 2.50 లక్షల కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పక్కా ఇళ్ళు రద్దు చేశారు అని గుర్తు చేశారు.

వరాహ గ్యాస్ ఏజెన్సీ అధినేత భరత్ మాట్లాడుతూ, మహిళల పేరిట ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇస్తారు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి ఉత్తర నియోజక వర్గ కన్వీనర్ సురేష్ బాబు, కో కన్వీనర్ రాంబాబు, నాయకులు కొప్పి శెట్టి శంకర్ రావు, బండా పోతు రాజు, మహిళా మోర్చ జిల్లా కార్యదర్శి కే.పద్మ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏయూను సందర్శించిన యూరోపియన్ కమీషన్ సభ్యులు

ప్రగతిని,పరితీరును కనబరుస్తోందని వారు సంతోషం వ్యక్తంచేశారు. ఏయూ విద్యార్థులు, పచ్చని చెట్లు, అహ్లాదకరమైన వాతావరణంతో తమకు ఎంతో నచ్చిందని వీసీ ప్రసాద రెడ్డికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నూతన ఆలోచనలతో పనిచేసే దిశగా యూరోపియన్ కమీషన్ సభ్యులను ఆహ్వానించారు. ఏయూలో ఎంటర్‌ప్యూనర్‌షిప్‌ను ప్రోత్సహిస్తూ నిర్వహిస్తున్న స్టార్టప్ ఎకోసిస్టం, సిఓఈ తదితర వసతులను వారికి వివరించారు. శాస్త్ర, పరిశోధన రంగాలతో పాటు ఏయూ కళలు, సోషల్ సైన్సెస్‌కి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న విధానం వారికి తెలియజేశారు. ఏయూకు ప్రత్యేకతను తీసుకువచ్చే విధంగా నిర్వహిస్తున్న ఫైన్ ఆర్ట్స్, డాన్స్-మ్యూజిక్, డాల్బీ స్టూడియో వంటి వసతులను వారికి వివరించారు. ఏయూలో యోగా కేంద్రాన్ని తాము సందర్శిస్తామని ప్రొఫెసర్ జార్జియోస్ కోరారు. యోగా విలేజ్‌ను సందర్శించడం, అక్కడ అందించే ప్రత్యేకమైన సహజ ఆహారాన్ని సైతం వారికి అందించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం యూరోపియన్ కమీసన్ ప్రతినిధులను వర్సిటీ తరపున సత్కరించారు. కార్యక్రమంలో ఎంఎల్ఆర్ విభాగాధిపతి ఆచార్య పి.జానకీరామ్, ఆచార్య ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### మిలాన్ కార్యక్రమం ఏర్పాట్లను నిరంతరం పరిశీలించండి

సెంట్రల్ మీడియన్ లలో మొక్కలను అందంగా తీర్చిదిద్దాలని, బీచ్ నందు అన్ని సోలార్ లైట్లను, సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని, వీక్షకుల కోసం పలుచోట్ల ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట త్రాగునీటిని ఏర్పాటు చేయాలని, కార్యక్రమంలో సందర్శకులకు, వీక్షకులకు, రవాణా సౌకర్యానికి ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లలో వున్న వ్యాపార బండ్లను తాత్కాలికంగా తొలగించాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్లు కేవిఎస్. రవి, సత్యనారాయణ రాజు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదర రావు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్, కార్యనిర్వాక ఇంజనీర్ రత్నాకర్ రెడ్డి, ఏసీపీలు, ఎ ఏం ఓ హెచ్ లు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తరాంధ్ర ఊపు అదిరిపోయింది

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరా. అటునుంచి సౌండ్ లేదు. చంద్రబాబు సంక్షేమ కార్యక్రమాల ముందు జగన్ నిలబడలేడు.

జగన్ సభ మధ్యాహ్నం 3 గంటలకు జరిగింది. మండుటెండలో జగన్ వాళ్ల కార్యకర్తలను సెల్ లో ఫ్లాష్ లైట్ ఆన్ చేయమన్నాడు. వాళ్ల కార్యకర్తలు ఒకళ్ల మొహం ఒకరు చూసుకున్నారు. జగన్ కు రేచీకటి ఉందా, చిప్ దొబ్బిందా అని నవ్వుకున్నారు. స్క్రిప్ట్ ఎవరో రాస్తే మధ్యాహ్నం అని కూడా అవగాహన లేని వ్యక్తి జగన్.

ఎన్నికలకు ముందు నవరత్నాలు అని నవ మోసాలు చేశారు. జలయజ్ఞం పేరుతో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పి తట్టమట్టి కూడా వేయలేదు.

సంపూర్ణ మద్యపాన నిషేధం చేసిన తర్వాతనే మహిళల ఓట్లు అడుగుతానన్నారు. ఇప్పుడు బూమ్ బూమ్ దుకాణాలు పెట్టి మద్యం ఏరులై పారిస్తున్నారు. మద్యం బానిసలుగా సమాజాన్ని తయారు చేస్తున్నారు. పురుగుమందుల కన్నా కల్తీ మద్యం తాగి లక్షలాది మంది చనిపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు టార్గెట్లు పెట్టి మరీ విక్రయిస్తున్నారు.

టీడీపీ బలం కార్యకర్తలు. దేశంలోనే కార్యకర్తల పార్టీ టీడీపీ. నాయకులు వెళ్ళినా కార్యకర్తలు అండగా ఉన్నారు. పసుపు జెండాను చూస్తే నూతన ఉత్సాహం. గత ఐదేళ్లుగా ఎన్ని కేసులు పెట్టినా మడమ తిప్పకుండా టీడీపీకి కాపలా కాశారు.

వైకాపా కార్యకర్తలకు బూమ్ బూమ్ కావాలి కానీ.. చంద్రబాబు ఒక్క పిలుపునిస్తే చాలు. మీ రుణం తీర్చుకునేందుకు కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటుచేసి ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు రూ.2 లక్షలు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఇప్పటి వరకు వందకోట్లు ఖర్చు చేశాం. బాధిత కుటుంబాల పిల్లలను చదివించలేకపోతే వారిని దత్తత తీసుకుని చదివిస్తున్నారు మా తల్లి భువనమ్మ.

నాకు అక్కా చెల్లెళ్లు, అన్నాదమ్ములు లేరు. అన్న ఎన్టీఆర్ 60 లక్షల మంది కార్యకర్తలను ఇచ్చారు. మనం అందరం ఒక కుటుంబం. అందరం కలిసి ముందుకు వెళ్లాలి.

టిడిపి కార్యకర్తలపై ఇప్పటివరకు అనేక అక్రమ కేసులు పెట్టారు. 2019కి ముందు నాపై ఒక్క కేసు కూడా లేదు. అలాంటిది నాపై 22 కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, అటెమ్ట్ మర్డర్ కేసులు పెట్టారు. ఇప్పటికి 7 సార్లు నన్ను పోలీస్ స్టేషన్ కు తీసుకుపోయారు. పోలీస్ స్టేషన్ నాకు అత్తగారి ఇల్లులా మారిపోయింది. పల్లా శ్రీనివాసరావు గారిపై అక్రమ కేసులు పెట్టారు.

15 ఏళ్లు సీఎంగా, 15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా చంద్రబాబు గారు పనిచేశారు. అర్ధరాత్రి పోలీసులను పంపి చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేశారు. చేయని తప్పుకు 53 రోజులు జైల్లో బంధించారు. ముందు 3వేల కోట్ల కుంభకోణం అన్నారు, తర్వాత 270 కోట్లన్నారు, ఇప్పుడు 27 కోట్లని అంటున్నారు.

అవినీతిపై చర్చకు టైం, డేట్ ఫిక్స్ చేయండి.. మేం సిద్ధం, మీరు సిద్ధమా? బాంబులకే మేం భయపడలేదు. చిల్లర కేసులకు మేం భయపడతామా?

నేను ఎవరినీ వదిలిపెట్టను. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారుల పేర్లు, అక్రమాలకు పాల్పడిన వైకాపా నాయకుల పేర్లు ఎర్ర పుస్తకంలో ఉన్నాయి. మేం వచ్చిన తర్వాత జ్యుడీషియల్ విచారణ చేయించి జైలుకు పంపిస్తాం. రెడ్ బుక్ ను చూపించి నాపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయాలంటున్నారు.

చంద్రబాబును ఆనాడు అక్రమంగా రిమాండ్ కు పంపిస్తే నాకు మొదట ఫోన్ చేసింది పవనన్న. మీకు అండగా నిలబడతానని, ధైర్యంగా ఉండాలని, ఏం కావాలన్నా ఒక్క ఫోన్ చాలని చెప్పారు.

చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు పవన్ రాష్ట్రానికి వస్తుంటే ఆయన విమానానికి పర్మిషన్ క్యాన్సిల్ చేసింది ప్రభుత్వం. రోడ్డు మార్గంలో రావాలని ప్రయత్నిస్తే ఏపీ బోర్డర్ లో 3గంటలు ఆపేశారు. అందుకే సైకో జగన్ ను తరిమికొట్టాలని చంద్రబాబు-పవన్ నిర్ణయించుకున్నారు.

టీడీపీ-జనసేన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటియం బ్యాచ్ చిచ్చు పెడతారు. వారికి రూ.5 ఇస్తే చాలు. అలాంటివారి పట్ల అప్రమత్తంగా ఉండాలి. వాటన్నింటిని తిప్పికొట్టాలి. పవన్ ఒక నినాదం తీసుకున్నారు. హలో ఏపీ.. బైబై వైసీపీకి అందరం కట్టుబడి ఉండాలి.

కార్యకర్తలందరూ ప్రతి గడపకు వెళ్లి సూపర్-6 కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలి. బూత్ లో బాగా పనిచేసే వారికి, టీడీపీ కార్యక్రమాలను ప్రజల్లోకి బాగా తీసుకెళ్లిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం.

బాదుడే బాదుడు, ఇదేం కర్మ మన రాష్ట్రానికి, బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాలు బాగా చేసిన వారికి ఉత్తమ కార్యకర్త అవార్డులు ఇచ్చాం. నా చుట్టూ కాకుండా ప్రజల్లో తిరిగితే.. నేనే మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తా. వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం. సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తా.. కానీ పనిచేసే వారినే ప్రోత్సహిస్తా.

విశాఖ సమాచారమ్
మంగళవారం 20-02-2024

## మంచి మాటలు

మాట వీపుకి చేటు చేయగలదని ఒక సామెత. ఇరుగు పొరుగువారితో, బంధువులతో ఆఫీస్‌లో పనులు చక్కబెట్టాలి అన్నా, నలుగురితో మెప్పు పొందాలి అన్నా మాట ముఖ్యం. మాటలు ఎప్పుడు కోటలు దాటకూడదు. దానివలన మనల్ని కోతల రాయుడు(రాలు) అంటారు తప్ప సీరియస్‌గా మనల్ని పట్టించుకోరు. అలాగే చాలామంది ముక్కుసూటిగా మాట్లాడతాము అని అనుకొని ఎదుటివారి మొహంమీదనే కర్కశంగా చెప్పేస్తుంటారు. అలా కూడా మంచిది కాదు. మాట్లాడటం రాదు వీరికి అని నిర్ణయించి వారు ఎప్పుడైనా ఎదురైతే పక్కకి తొలగిపోతారు.

మాట్లాడటం ఒక చక్కని కళ. కొంతమంది గంటలకొద్దీ మాట్లాడుతుంటే వినాలనిపిస్తుంది. మరికొంతమంది మాట్లాడుతుంటే, వీళ్ళు మనల్ని ఎప్పుడు వదలిపెడతారా అని అనుకుంటాం. సందర్భోచితంగా నలుగురికీ నచ్చేటట్లు ముచ్చటగా మాట్లాడటం నిజంగా ఒక కళ. మరికొంతమంది, తమకు తెలిసినది, మళ్లీ మళ్లీ ఎక్కడ పడితే అక్కడ, మాట్లాడేవాడికి అంతరాయం కలిగించి కూడా మాట్లాడుతుంటారు. అది కూడా సరికాదు..

ఇక సంభాషణలలో చాలా రకాలు ఉన్నాయి. **హితభాషణం, మితభాషణం, స్మితభాషణం, ప్రియభాషణం, పూర్వభాషణం**- ఇలా చాలావిధాలు ఉన్నాయి. ఇవన్నీ ఒకే మనిషి వద్ద వుంటే అతని చెంతనే మనకు ఉండాలనిపిస్తుంది. **హితభాషణం** అన్నిటిలోకి చాలా కష్టమైన విధానం. అవతలివాడికి హితం చెప్పటం. అది సామాన్యమైన విషయం కాదు. ఎందుకంటే, సలహాలు ఎవరూ సంతోషంగా స్వీకరించరు, ఎవరికైతే అవి అవసరమో, వారు తిరస్కరిస్తారు. **మితభాషణం,** క్లుప్తంగా ఎంతవరకు మాట్లాడాలో, అంతవరకే మాట్లాడటం మితభాషణం. అనవసరంగా, అతిగా మాట్లాడితే అపార్థాలు రావటానికి చాలా అవకాశాలు వున్నాయి. అందువల్ల బాగా ఆలోచించి క్లుప్తంగా మాట్లాడటం నేర్చుకోవాలి. **స్మితభాషణం** మాట్లాడే విషయాన్ని చిరునవ్వుతో మాట్లాడటం స్మితభాషణం. పళ్ళు కనపడకుండా నవ్వటమే 'స్మితం'. అలా ఏ విషయాన్నయినా కూడా నవ్వుతూ చెప్పగలగాలి. **ప్రియభాషణం,** ప్రియభాషణలో కొన్ని అసత్యాలు ఉండే అవకాశంవుంది. అయితే కొన్ని సందర్భాల్లో అవి చాలా తప్పనిసరి. ఇతరుల మనసు బాధపెట్టకుండా ప్రియంగా మాట్లాడటం చాలా కష్టమైన పని. ఒక్కోసారి అవతలివారికి తెలిసిపోయే ప్రమాదం కూడా వుంది.

**పూర్వభాషణం,** దీనికి చక్కని సంస్కారం అవసరం. అవతలి మనిషితో ముందుగా మనమే మాట్లాడటమే పూర్వభాషణం. అవతలి మనిషి మనకన్నా గొప్పవాడా, చిన్నవాడా అని చూడకుండా పలకరించటం చాలా గొప్ప సుగుణం. సంభాషణం ఒక గొప్ప భూషణం, ఎందుకంటే సంభాషణ బాగోలేకపోతే కింద పేర్కొన్న విధంగా మనం దేన్నైనా కోల్పోవచ్చు.

కోపంతో మాట్లాడితే గుణాన్ని కోల్పోతాం. ఎక్కువగా మాట్లాడితే ప్రశాంతతను కోల్పోతాం. అనవసరంగా మాట్లాడితే అపార్థాలకు తావిస్తాం, స్నేహితులను కోల్పోతాం. అహంకారంతో మాట్లాడితే ప్రేమను కోల్పోతాం. అసత్యం మాట్లాడితే శీలాన్ని కోల్పోతాం. ఆలోచించి మాట్లాడితే వ్యక్తిత్వాన్ని, ప్రత్యేకతను కాపాడుకుంటాం.

మాటలలో చాలా రకాలుంటాయి. మంచి మాటలు, చెడు మాటలు. చెడు మాటలు నాలుగు విధాలుగా ఉంటాయి. పారుష్యం అనగా కఠినంగా మాట్లాడడం. కష్టం కలిగించే విధంగా మాట్లాడితే కష్టాలు, సమస్యలే కాక మిత్రులు కూడా శత్రువులు అవుతారు. అందువలన అశాంతి, దుఃఖం కలుగుతుంది. ఇతరులు వారితో మాట్లాడేందుకు సంకోచిస్తారు. అనృతం అనగా అసత్యం చెప్పడం. దీనివలన ఆత్మ, మనస్సు కలుషితమవుతాయి. సత్యం దేవతల వ్రతం అని, అసత్యం చెప్పడం అసురుల స్వభావమని వేదవిదులు అంటున్నారు. అసత్యవాదులు జీవించినా మరణించినవారితో సమానమని వేదోక్తి. పైశున్యం అనగా చాడీలు చెప్పడం. దీనివలన కుటుంబాలలో కలహాలు, సన్నిహితులతో విరోధాలు ఏర్పడతాయి. పరస్పరం అసూయ, అసహనం ఏర్పడతాయి. ఇతరులనుండి అవమానాల్ని, అవహేళనల్ని పొందాల్సి వుంటుంది. వీరు సాంఘిక జీవనం కోల్పోతారు. అసందర్భ ప్రలాపం, పరమాత్మ ప్రసాదించిన వాక్కును ఆచి తూచి వినియోగించాలి. అనవసరంగా, అసందర్భంగా వ్యర్థంగా మాట్లాడకూడదు. ఎడతెగకుండా మాట్లాడుతుంటే ఇతరులకు చిరాకుపుడుతుంది. ఇక చాలామంది మాట్లాడుతూ పోతూనే వుంటారు. ఎదుటివారు ఏమి చెప్పాలి అనుకుంటున్నది అస్సలు వినరు. తాము చెప్పిందే వేదం అనుకుంటారు. ఇలా ఎప్పుడూ చేయరాదు. ఎదుటివారు ఏమి చెప్తున్నారో కూడా వినరు. ఏదో పని ఉన్నట్టుగా బడబడా మాట్లాడేసి వెళ్లిపోతారు.

మాట లేకుంటే చోటే లేదన్నది ఓ సామెత. ఆ చోటన్నది ఊళ్లో అయినా.. ఎదుటివాళ్ల గుండెల్లోనైనా! మనిషి సంగతి చెప్పేది మాటే. ఉపాధ్యాయులనుంచి రాజకీయ నాయకుల వరకూ, సాహితీ ఉపన్యాసకులనుంచి కార్పొరేట్ బృంద నాయకులవరకూ ఏ రంగంలోనివారైనా సరే గెలవాలంటే ప్రసంగ కళమీద పట్టు సాధించాల్సిందే.

సంభాషించడం ఒక అందమైన కళ. మన సంభాషణ ఆసక్తికరంగా ఉంటేనే ఎదుటివారు మనతో సంభాషించటానికి ఇష్టపడతారు. లేదంటే మనతో సంబంధాన్ని, స్నేహాన్ని తుంచేసుకుంటారు. ఎదుటివారితో మాట్లాడేముందు మనతో మనం మాట్లాడుకోవాలి. ప్రతిరోజూ మీరు మీతో మాట్లాడుతూ మీరు చేసే పనులను, ఫలితాలను చర్చించుకుంటూ మిమ్మల్ని మీరు బాగా తెలుసుకున్నపుడే ఎదుటివారితో బాగా సంబంధ బాంధవ్యాలని కొనసాగించగలరు.

# జగనన్నకు చెబుదాం-స్పందనకు 383 అర్జీలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రతి సోమవారం నిర్వహిస్తున్నా జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. డీఆర్వో డి.తిప్పే నాయక్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణిబీ సీపీవో పీ.త్రీనాథ్, కాకినాడ డీఎల్డీవో పి నారాయణ మూర్తిలతో కలిసి హాజరై జిల్లాల నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ అర్జీలను సత్వరం పరిష్కారించ వలసిందిగా ఆయా శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-383 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ఒకే అంశంపై మళ్ళీ మళ్ళీ అర్జీలు నమోదు కాకుండా అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే సంక్షేమ ఫలాలు



**విజయనగరం:** అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసి, వాటి ఫలాలను తక్షణం అందించడమే తమ ప్రభుత్వ విధానమని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు, జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలంతా తమకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

రాజాం పట్టణంలోని ఆదర్శనగర్, డోలపేటల్లో ఒక్కోటి రూ.80 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, రూ.108 లక్షలతో నిర్మించిన సబ్ ట్రెజరీ కార్యాలయ భవనాన్ని, రూ.కోటిన్నరతో నిర్మించిన రాజాం బస్ కాంప్లెక్స్ ను మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు.

బస్ కాంప్లెక్స్ వద్ద జరిగిన సభలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, తమ ప్రభుత్వ హయాంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేయడమే కాకుండా, వాటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రారంభించడం కూడా గొప్ప విషయంగా పేర్కొన్నారు. అది తమ ప్రభుత్వ విధానమని చెప్పారు. సుమారు ఆరు నెలల్లోనే బస్ కాంప్లెక్స్ పూర్తి చేసినందుకు అభినందించారు. ముఖ్యమంత్రి ఏ నిర్ణయం తీసుకున్నా, ప్రజలకు తక్షణ ఫలాలు అందించడానికేనని అన్నారు. ఒక వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే, రాష్ట్రంలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రముఖ వ్యాపార కూడలిగా రాజాం అభివృద్ధి చెందిందని, ఇక్కడ అన్ని వసతులతో కూడిన బస్ కాంప్లెక్స్ చాలా అవసరమని చెప్పారు. త్వరలో రాజాం లో బస్ డిపో కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతిపక్ష నాయకులు తమను, తమ ప్రభుత్వ కార్యక్రమాలను విమర్శించడానికి పరిమితం కాకుండా, ప్రజలకోసం తాము ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఇష్టానుసారం మాట్లాడటం సరికాదని, పెద్దా చిన్నా తేడా చూసుకొని మాట్లాడాలని హితవు పలికారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరించినవారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, వైద్యారోగ్య రంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు జరుగుతోందని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రాథమిక వైద్యాన్ని స్థానికంగానే అందించడంతో బాటు, ఆరోగ్య శ్రీ నెట్ వర్కు ఆసుపత్రులు, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు.

ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఇవి కొనసాగాలంటే, మళ్ళీ జగన్ మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమాల్లో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు, జోనల్ చైర్మెన్ గదల బంగారమ్మ, వైసీపీ నియోజక వర్గ ఇంచార్జీ డాక్టర్ తలే రాజేష్, నాలుగు మండలాల జెడ్పీటీసీలు, ఎంపిపిలు, వైద్య శాఖ, ఖజానా శాఖ, ఆర్టీసితో బాటు వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనన-మరణ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో జారీ చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జనన-మరణ మరియు వివాహ ధ్రువీకరణ పత్రాలను సకాలంలో జారీ చేయాలని సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట శేషమ్మ అధికారులకు సూచించారు. సోమవారం ఆమె ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (అమరావతి) ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జీవీఎంసీ నాలుగవ జోన్ (సూర్యబాగ్) లో జనన-మరణ మరియు వివాహ దృవీకరణ పత్రాల జారీపై జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, స్టేటస్టికల్ ఆఫీసర్ పి.డి.వి.ప్రసాదరావు, పంచాయతీ ఆఫీసర్ ఎం.వీ.ఎస్.శ్రీనివాస్ రావు, జీవీఎంసీ రిజిస్ట్రర్లు, సబ్ రిజిస్ట్రర్లతో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.


ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనన మరణ ధ్రువీకరణ పత్రాలు నిర్ణీత సమయానికే అందించాలని అధికారులకు సూచించారు. ఏ ఏ సర్టిఫికేటు ఎంత రుసుము చెల్లించాలి, ఎన్ని దినాల్లో అందించాలన్న దానిపై ఆరా తీశారు. ముఖ్యంగా సిటిజన్ చార్ట్ ప్రకారం ఎవరికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జనన-మరణ ధ్రువీకరణ పత్రాలు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ విధులు తెలుసుకొని ప్రజలకు సర్వీసులు అందించాలన్నారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాలు అందించడంలో జాప్యం ఉన్నందున చాలావరకు అవి లీగల్ అవుతున్నాయని, సాధ్యమైనంతవరకు వాటిని నిర్ణీత సమయానికే అందించాలని సూచించారు.

అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీలో జనన మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం జరుగుతుందని, జీవీఎంసీలో 8 జోన్లలో జోన్ల కమిషనర్లు, ఎ.ఎం.ఒ.హెచ్.ల ద్వారా ధ్రువ జనన-మరణ ధ్రువీకరణ పత్రాలు రిజిస్ట్రేషన్ చేసి అందించడం జరుగుతుందని తెలిపారు. జనన-మరణ ధ్రువీకరణ పత్రాలలో సవరణలు మొదలైనవి సాంకేతికంగా ఉన్నవి స్టేటస్టికల్ అధికారి ద్వారా సరైన పత్రాలు సమర్పించినచో పరిష్కరించండం జరుగుతుందన్నారు.

తదుపరి డిస్టిక్ రిజిస్టర్, పంచాయతీ ఆఫీసర్ మ్యారేజ్ ధ్రువీకరణ పత్రాలు అవి అందించే విధివిధానాలను వివరించారు.

ఈ అవగాహన సదస్సులో జోనల్ కమిషనర్లు, ఎ.ఎం.ఒ.హెచ్.లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, గర్భిణులలో రక్తహీనత గలుగకుండా చర్యలు : జిల్లా కలెక్టర్టు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో విద్యార్థులు, గర్భిణులు రక్తహీనతకు గురి కాకుండా ప్రణాళికాయుతంగా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. ఈ విషయమై సోమవారం ఆయన జిల్లాలోని పి.హెచ్.సి.ల డాక్టర్లు, మండల విద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏయే గ్రామాలు, సచివాలయ పరిధిలో రక్తహీనత వున్నదో గుర్తించి తగిన పౌష్టికాహారం, మందులు వాడేవిధంగా చూడాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను గూర్చి మండలాలు, పాఠశాలల వారిగా విద్యార్థులలో కలిగిన రక్తహీనత గురించి సమీక్షించారు. తరువాత గర్భిణుల గూర్చి చర్చించారు. కొన్ని మండలాలు, ప్రాంతాలలో తగ్గుదలకు గల కారణాలను విశ్లేషించి తగిన విధంగా పౌష్టికాహారం, మందులు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలలో కొంతమందికి మాత్రమే రక్తహీనత కలగడానికి గల కారణాలను తెలుసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు, వసతి గృహాలలో వున్న విద్యార్థలకు, గర్భణులకు పౌష్ఠకాహారం పై తగిన అవగాహన చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులు, అంగన్ వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది ద్వారా పూర్తి అవగాహణ కలిగించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ.హేమంత్, జిల్లా విద్యాధికారి మహలక్ష్మమ్మ, స్త్రీ శిశు సంక్షేమాధికారి అనంతలక్ష్మి, జిల్లాలోని మండల విద్యాధికారులు, పి.హెచ్.సి.ల డాక్టర్లు పాల్గొన్నారు.

## దుర్గమ్మవారి ఆలయాన్ని ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):** మండలం హరిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయాన్ని సోమవారం నాడు యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ)లు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రమణమూర్తి రాజుకు ఘన స్వాగతం పలికారు. ప్రారంభోత్సవనన్తరం శిలాఫలకాన్నిఆవిష్కరించిన ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మధ్యాహ్నం నుంచి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు మండల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22 వార్డు కార్పొరేటర్ అయిన పీతల మూర్తి యాదవ్ వలన 500 కుటుంబాలు రోడ్డున పడ్డాయి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మద్దిలపాలెం కళాభారతి రోడ్డుకు ఇరువైపుల చిరు వ్యాపారాలు పెట్టుకుని బతుకుతున్న కుటుంబాలకు 22వ వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ గత 20 సంవత్సరాలుగా ఇదే చిరు వ్యాపారాలు చేసుకుని బతుకుతున్న కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారని చిరు వ్యాపారాలు ఎంతో దుఃఖంతో ధర్నాలు చేస్తున్నారు ఈ సమస్య పైన ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని చిరు వ్యాపారాలకు న్యాయం చేయాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు దీనిపైన తక్షణమే జివిఎంసి కమిషనర్ అదే విధంగా సచివాలయం సిబ్బంది అందరూ ఉన్నత స్థాయి సర్వే నిర్వహించి చిరు వ్యాపార కుటుంబాలకు న్యాయం చేస్తారని 500 చిరు వ్యాపార కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తారని కోరుకుంటున్నారు.

## జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 41 ఫిర్యాదులు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 41 ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులుసమస్యలను ఎస్పీముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సత్యనారాయణ రావు, ఎస్బై కె.సావిత్రి పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

# నానబెట్టిన 4 ఎండు ఖర్జూరాలు తినడం వల్ల ప్రయోజనాలు



శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే వివిధ ఆహార ఉత్పత్తులు ఉన్నాయి. వాటిలో ఎండు ఖర్జూరం ఒకటి. ఎండు ఖర్జూరం అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఎండు ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయని మరియు వివిధ ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం లభిస్తుందని మీకు తెలుసా? ఈ హార్డ్ డ్రై డేట్ ఫ్రూట్‌ని రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి.

ముఖ్యంగా ఎండు ఖర్జూరాలను రాత్రి పడుకునే ముందు నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే శరీరం దృఢంగా ఉంటుంది. కాబట్టి ఎండు ఖర్జూరాలను నీటిలో నానబెట్టి తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో తెలుసుకుందాం.

**1. మలబద్ధకం నుండి ఉపశమనం :** ఇతర ఆహార పదార్థాల కంటే ఎండు ఖర్జూరంలో ఎక్కువ ఫైబర్ ఉంటుంది. జీర్ణవ్యవస్థ యొక్క ఆరోగ్యకరమైన పనితీరుకు ఈ ఫైబర్ అవసరం. మీరు తరచుగా మలబద్ధకం సమస్యలతో బాధపడుతుంటే, ఎండు ఖర్జూరాలను రాత్రి పడుకునే ముందు నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం నిద్రలేచిన తర్వాత ఖాళీ కడుపుతో తినడం వల్ల మలబద్ధకం నుండి త్వరగా ఉపశమనం పొందవచ్చు. ఇది కడుపు ఉబ్బరం వంటి సమస్యలను కూడా నివారిస్తుంది.

**2. మెమరీ మెరుగుదల:** ఎండు ఖర్జూరాలను ప్రతి రాత్రి నానబెట్టి, మరుసటి రోజు ఉదయం తినడం వల్ల జ్ఞాపకశక్తి మరియు మేధస్సు మెరుగుపడుతుంది. ఇది అల్జీమర్స్ వంటి వయస్సు-సంబంధిత డిమెన్షియా ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

**3. రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణ :** మీకు మధుమేహం ఉందా? మీ రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోవాలనుకుంటున్నారా? అందుకోసం ఎండు ఖర్జూరాలను నీటిలో నానబెట్టి రోజూ తినాలి. ఎందుకంటే ఎండు ఖర్జూరంలో ఉండే వివిధ యాంటీ ఆక్సిడెంట్లు వివిధ ప్రయోజనాలను అందిస్తాయి. అలాగే మధుమేహ వ్యాధిగ్రస్తులు రోజుకు ఒక ఎండు ఖర్జూరం మాత్రమే తీసుకోవాలి. అది కూడా ఒకసారి డాక్టర్ తో చర్చించాలి.

**4. ఎముకలలో బలం :** ఈరోజుల్లో మనుషుల్లో ఎముకలకు సంబంధించిన సమస్యలు పెరిగిపోతున్నాయి. కాల్షియం ఎముకల ఆరోగ్యానికి అవసరమైన పోషకం. ఈ కాల్షియం ఎండు ఖర్జూరాల్లో పుష్కలంగా ఉంటుంది. మరియు దీనిని నానబెట్టి తిన్నప్పుడు, కాల్షియం శరీరానికి సులభంగా లభిస్తుంది. కాబట్టి ఎముక సంబంధిత సమస్యలను నివారించడానికి, ప్రతిరోజూ 3 నానబెట్టిన ఎండు ఖర్జూరాలను తినండి.

**5. రక్తహీనత నయం :** రక్తహీనత సమస్యతో బాధపడేవారు రోజూ డ్రై డేట్ ఫ్రూట్ తీసుకోవాలి. ఎందుకంటే ఎండు ఖర్జూరంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి రక్తహీనతతో బాధపడేవారు త్వరగా కోలుకోవడానికి ఎండు ఖర్జూరం పండ్లను నీటిలో కలుపుకోవాలి. ముఖ్యంగా ఐరన్ లోపం మరియు రక్తహీనతకు గురయ్యే అవకాశం ఉన్నందున గర్భిణీ స్త్రీలకు ఎండు ఖర్జూరాలు చాలా మేలు చేస్తాయి.

**6. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది :** ప్రస్తుతం చాలా మంది గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. కానీ ఎండు ఖర్జూరాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో చాలా సహాయపడతాయి. ఎండు ఖర్జూరంలో కొవ్వు తక్కువగా ఉంటుంది, సోడియం తక్కువగా ఉంటుంది, పొటాషియం మరియు కొలెస్ట్రాల్ రహితంగా ఉంటుంది. ఇవన్నీ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి, రక్తపోటును నియంత్రించడానికి మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

**7. శరీర బలం పెరగడం :** ఎండు ఖర్జూరంలో గ్లూకోజ్ మరియు ఫ్రక్టోజ్ వంటి సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. ఈ చక్కెరలు శరీరానికి త్వరగా శక్తిని అందిస్తాయి. కాబట్టి రోజంతా ఎనర్జిటిక్ గా ఉండాలంటే ఉదయాన్నే నీళ్లలో నానబెట్టిన ఎండు ఖర్జూరాలను తినండి.

# వంటగది కోసం వాస్తు చిట్కాలు



పరిశుభ్రత ఎక్కువగా ఉండే ఆ ఇంట్లో లక్ష్మి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని చెబుతారు. శుభ్రమైన ఇంటి వాతావరణం కూడా సానుకూలంగా ఉంటుంది. ఇంటిలోని ప్రతి మూల ప్రత్యేకంగా ఉన్నప్పటికీ, వంటగదిలో లక్ష్మి దేవితో పాటు అన్నపూర్ణ మాత కూడా నివసిస్తుంది.

మిగిలిన గదుల్లాగే మనం కూడా వంటగదిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. చిన్న చిన్న విషయాలను మార్చుకోవడం ద్వారా మన ఇంటి ఆనందాన్ని కాపాడుకోవచ్చు. మీ ఇంట్లో ధనం మరియు ధాన్యాల కొరత ఉండకూడదని మీరు కూడా కోరుకుంటే, ఖచ్చితంగా క్రింద ఇవ్వబడిన ఈ సాధారణ చర్యలను అనుసరించండి.

**సరైన దిశలో జాగ్రత్త వహించండి :** మీ వంటగది సరైన దిశలో లేకుంటే, మిమ్మల్ని ఎల్లప్పుడూ వ్యాధులు చుట్టుముడతాయి. ఇది మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది, కాబట్టి వంటగది ఎల్లప్పుడూ సరైన దిశలో నిర్మించబడటం ముఖ్యం. మీరు మీ వంటగదిని సౌత్ ఈస్ట్ జోన్‌లో చేసుకోవాలి.

**విండో ఈ దిశలో ఉండాలి :** వంటగదిలో తూర్పు దిశలో కిటికీ ఉంటే, అది చాలా పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఈ దిశ నుండి వంటగదిలోకి సానుకూల శక్తి ప్రవేశిస్తుంది. ఉదయాన్నే వంటగదిలో సూర్యకాంతి పడటం చాలా మంచిదని చెబుతారు.

**ఇలా వంట చేయండి :** వంటగదిలో తప్పుడు దిశలో ఆహారాన్ని వండడం కూడా హానికరం అని నిరూపించవచ్చు. అటువంటి పరిస్థితిలో, వంట చేసేటప్పుడు, మీ స్థానం ఎల్లప్పుడూ తూర్పు వైపు ఉండాలి.

**ఇక్కడ ఫ్రిజ్, మైక్రోవేవ్ మరియు మిక్సర్ ఉంచండి :** వంటగదిలో ఫ్రిజ్, మైక్రోవేవ్, మిక్సర్ గ్రైండర్ మొదలైన అనేక ఎలక్ట్రానిక్ వంటగది ఉపకరణాలు ఉన్నాయి. వాస్తు శాస్త్రం ప్రకారం, ఈ వస్తువులను ఉంచడానికి సరైన దిశ కూడా ఉంది. మీరు సౌత్ ఈస్ట్ జోన్‌లో మిక్సర్‌ను ఉంచవచ్చు. మరియు ఫ్రిజ్‌ను నార్త్ వెస్ట్ జోన్‌లో ఉంచవచ్చు. మీకు కావాలంటే, మీరు నార్త్ వెస్ట్ జోన్‌లో వంటగది వెలుపల ఫ్రిజ్‌ను ఉంచవచ్చు. ఇది మీకు అదృష్టాన్ని కలిగిస్తుంది.

**ఇది పాత్రలకు సరైన స్థలం :** పాత్రలను ఉంచడానికి, ముఖ్యంగా పెద్ద పాత్రలను ఉంచడానికి ఎల్లప్పుడూ వెస్ట్ లేదా సౌత్ వెస్ట్ జోన్‌ను ఎంచుకోండి, ఇది సరైన దిశ.


**పొరపాటున కూడా వంటగదిలో ఈ రంగు వేయవద్దు :** అవును, వంటగదిని పెయింటింగ్ చేసేటప్పుడు, మీరు రంగులను కూడా చాలా జాగ్రత్తగా ఎంచుకోవాలి. ఎరుపు వంటి చాలా ముదురు రంగులను పొందడం మానుకోండి. ఇది కాకుండా, మీరు నలుపు మరియు గోధుమ రంగు పెయింట్ చేయకుండా ఉండవలసి ఉంటుంది. నిమ్మకాయ పసుపు, పాస్టెల్ గ్రీన్ మొదలైన రంగులను ఎంచుకుంటే ఆహ్లాదకరమైన ఫలితం కూడా లభిస్తుంది.

**టాయిలెట్ పైన ఎప్పుడూ వంటగదిని నిర్మించవద్దు :** మన దేశంలో ధాన్యాన్ని కూడా దేవుడిగా భావిస్తారు. దీన్ని ఎలా మెచ్చుకోవాలో తెలిసిన వారు, దేవుడు కూడా వారి పట్ల సంతోషిస్తాడు. అటువంటి పరిస్థితిలో, ఇంటి వంటగది ఆలయం కంటే తక్కువ కాదు, కాబట్టి పొరపాటున కూడా టాయిలెట్ పైన లేదా క్రింద వంటగది చేయవద్దు.

**మీ ముందు కత్తి మరియు చెంచా ఉంచవద్దు :** వండేటప్పుడు కత్తులు, స్పూన్లు కావాలి కానీ వాటిని ఎప్పుడూ మనముందు ఉంచుకోవాలని కాదు. మీరు ఇలాంటి వాటిని లోపల ఉంచాలి.

**విరిగిన వస్తువులను వెంటనే తొలగించండి :** మీ వంటగదిలో పాత పగిలిన పెట్టెలు, ఏదైనా విరిగిన పాత్రలు మొదలైన అనేక పనికిరాని వస్తువులు పేరుకుపోయినట్లయితే, మీరు వెంటనే మీ వంటగది నుండి అలాంటి వాటిని విసిరేయాలి. అలాంటివి ఇంట్లో ప్రతికూలతను తెస్తాయని నమ్ముతారు.

# రక్తపోటుకి వయస్సుతో పనేంటి?



రక్తపోటు ఈ మధ్యకాలంలో చాలా మందిని వేధిస్తున్న సమస్య. చిన్న వయస్సు వారిలోనూ ఈ సమస్య కనిపిస్తోంది. రక్తపోటు గుండెపోటుకు దారి తీసి ప్రాణాలను సైతం హరిస్తోంది. అధిక రక్తపోటును హైపర్ టెన్షన్ అని కూడా అంటారు. కొన్ని కారణాల వల్ల గుండెపై పడే ఒత్తిడితో గుండెకు రక్తాన్ని సరఫరా కష్టంగా మారుతుంది. ఇది రక్తనాళాలకు హాని కలిగించవచ్చు. గుండెకు రక్త ప్రసరణ, ఆక్సిజన్ సరఫరా తగ్గిపోతుంది. ఇది గుండె జబ్బులకు, గుండె పోటుకు దారి తీస్తుంది.

చాలా మంది రక్తపోటు గురించి తక్కువ అంచనా వేస్తుంటారు. మరికొందరు ఎక్కువగా ఆలోచించి బీపీ పెంచేసుకుంటారు. రక్తపోటుకు సంబంధించి చాలా మంది చాలా రకాలుగా చెబుతుంటారు. అందులో కొన్ని నిజాలు, కొన్ని తప్పులు ఉండొచ్చు. రక్తపోటు గురించి అపోహలు ఏంటి, నిజాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**1. 140/90 mm Hg కంటే ఎక్కువ ఉంటేనే అధిక రక్తపోటు :** ఒకప్పుడు 140/90 mm Hg కంటే రక్తపోటు ఎక్కువగా ఉంటే అధిక రక్తపోటుగా భావించే వారు. అయితే 130/80 mm Hg ఉన్నప్పటికీ వారిలో హృదయ సంబంధ వ్యాధుల చరిత్ర ఉన్నా, కుటుంబంలో ఎవరికైనా గతంలో గుండె జబ్బులు వచ్చిన సందర్భాలు ఉన్నా వైద్యులు దానిని అధిక రక్తపోటుగా భావించి వైద్యులు రాసిస్తుంటారు.

**2. అధిక రక్తపోటు సంకేతాలు స్పష్టంగా కనిపిస్తాయి :** రక్తపోటులో రెండు రకాలు ఉంటాయి. ప్రాథమికం, ద్వితీయం. ప్రాథమిక రక్తపోటులో ఎలాంటి లక్షణాలూ కనిపించవు. శరీరంలోపలి ధమనుల్లో సమస్య ఉన్నా అది బయటకు కనిపించదు. ద్వితీయ రక్తపోటు ఉన్న వారిలో మాత్రమే లక్షణాలు కనిపిస్తాయి. అందుకే లక్షణాలు బయటకు కనిపించనంత మాత్రాన రక్తపోటు లేదనుకోవడం పొరపాటే.

**3. ఉప్పు తినకపోతే చాలు రక్తపోటు రాదు :** అధిక రక్తపోటుకు ఉప్పు ప్రధాన కారణం అని చాలా మందికి తెలిసిందే. కూరల్లో, చిరు తిండ్లలో ఉప్పు వేసుకోనంత మాత్రాన ప్రమాదం తొలగిపోదు. ఇతర ఆహారాల నుంచి సోడియం లాంటివి శరీరంలోకి వస్తూనే ఉంటాయి. రొట్టెలు, రోల్స్, పౌల్ట్రీ, మాంసం, చీజ్‌బర్గర్‌లు, శాండ్‌విచ్‌లు, సాల్టెడ్ ఫుడ్స్, ప్యాకేజ్డ్ ఫుడ్స్, చిప్స్ వంటి వాటిలో సోడియం ఎక్కువగా ఉంటుంది.

**4. కాఫీ తాగడం వల్ల రక్తపోటు పెరుగుతుంది :** కాఫీ, టీలలో కెఫిన్ ఉంటుంది. అదో ఉద్దీపన పదార్థం. దాని వల్ల రక్తపోటు పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. అయితే కాఫీ తాగడం వల్ల పెద్దగా ప్రమాదం లేదని అధ్యయనాలు చెబుతున్నాయి. కానీ సోడా, కూల్ డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్, మద్యం సేవించడం వల్ల రక్తపోటు పెరిగే అవకాశాలు ఉంటాయి. కాబట్టి వాటిని నియంత్రించుకోవడం ముఖ్యం.

**5. అధిక రక్తపోటు స్త్రీలలో కంటే పురుషుల్లోనే ఎక్కువ :** ఇది వయస్సు మీద ఆధారపడి ఉంటుంది. 50 ఏళ్లు దాటిన స్త్రీ, పురుషుల్లో.. రక్తపోటు వచ్చే అవకాశాలు పురుషులకే ఎక్కువ. అయితే మెనోపాజ్(రుతువిరతి) తర్వాత స్త్రీలలో కూడా రక్తపోటు ఎక్కువగా కనిపిస్తుంది. పురుషుల కంటే కూడా మహిళలు రక్తపోటును ఎదుర్కొనే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. గర్భనిరోధక మాత్రలు, గర్భధారణ సమయంలో స్త్రీలలో అధిక రక్తపోటు రావొచ్చు.

**6. యువకుల్లో రక్తపోటు రాదు :** సాధారణంగా రక్తపోటు సమస్య వృద్ధులను ఎక్కువగా వేధిస్తుంది. అలా అని యువకుల్లో రాదు అని చెప్పడానికి వీల్లేదు. ఈ మధ్యకాలంలో చాలా మంది యువకులు కూడా బీపీతో బాధపడుతున్నారు. ధమనుల్లో ఏర్పడే సమస్యల వల్ల ఎవరికైనా హైబీపీ, లోబీపీ రావొచ్చు. యువకుల్లో హైబీపీ ఉండే అవకాశాలు ఎక్కువ. అధిక బరువు, ఊబకాయం, కదలకుండా ఉండే జీవనశైలి వల్ల రక్తపోటు సమస్య యువకులు కూడా ఎదుర్కొంటున్నారు.

**7. కుటుంబంలో ఎవరికైనా ఉంటే ఏం చేసినా రక్తపోటు వస్తుంది :** కుటుంబంలో ఎవరికైనా రక్తపోటు ఉంటే ఇతరులకు వచ్చే అవకాశాలు ఎక్కువ. అయితే సమతుల్యమైన ఆహారం, సరైన బరువు నిర్వహణ, జీవనశైలి మార్పులతో రక్తపోటు ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.

# ఇంట్లో మొక్కలతో ఆరోగ్యం



ఇంట్లో మొక్కలు పెంచుకోవడం అంటే చాలా మందికి ఇష్టంగానే ఉంటుంది. అవి ఇంటికి సహజ సౌందర్యాన్ని తీసుకువస్తాయి. ఇల్లు చూడటానికి పచ్చగా కలకలలాడుతుంది. ఇంట్లో మొక్కలు పెంచుకోవడం ద్వారా కేవలం ఆకర్షణగా మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయంటున్నారు వైద్య నిపుణులు. ఇండోర్ ప్లాంట్స్ వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతున్నారు. ఇంట్లో మొక్కలు పెంచడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**1. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది:** పచ్చని మొక్కలతో సమయం గడపడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతుందని పలు పరిశోధనలు తేల్చాయి. మొక్కల్లో ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ తక్కువ స్థాయిలో ఉంటుంది. దాని వల్ల ప్రశాంతత, విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. అందువల్లే ఈ మధ్య చాలా ఆసుపత్రులు తమ డిజైన్లలో మార్పులు చేసి మరీ మొక్కల పెంపకంపై ఎక్కువ దృష్టి పెడుతున్నారు.

**2. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** ఇండోర్ మొక్కల పెంచుకోవడం వల్ల ఒత్తిడి స్థాయిలను చాలా వరకు తగ్గించుకోవచ్చు. మొక్కల చుట్టూ ఉండడం వల్ల మీరూ చాలా ప్రశాంతంగా ఫీలవుతుంటారు. దీని వల్ల ఒత్తిడి తగ్గడమే కాదండోయ్ జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

**3. రోగనిరోధక శక్తిని పెంచుతుంది:** ఇంట్లో మొక్కలు ఉండడం వల్ల రోగనిరోధక వ్యవస్థను పెంచుకోవచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. మొక్కలుఫైటో సైడ్లను విడుదల చేస్తాయి. ఇవి హానికరమైన బ్యాక్టీరియా మరియు వైరస్‌లతో పోరాడడానికి సహాయపడే సహజ రసాయనాలు. మీ ఇంట్లో మొక్కలు ఉండడం వల్ల మీరు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలను తగ్గించుకోవచ్చు.

**4. మెరుగైన నిద్ర :** మొక్కలు ఒత్తిడిని తగ్గిస్తూ విశ్రాంతిని ప్రోత్సహిస్తాయి. లావెండర్ సహా జాస్మిన్ తో సహా కొన్ని మొక్కలు మంచి నిద్రను ప్రోత్సహించడంలో సహాయపడే ఉపశమన ప్రభావాలను కల్గి ఉంటాయి.

కాబట్టి మీరు ఇంట్లో, ఇంటి ఆవరణలో వీలైనంత ఎక్కువగా మొక్కలను పెంచుకోండి. మీ మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని బాగు చేసుకోండి.

# జీర్ణ సమస్యలకు చెక్ పెట్టే పండు



ప్రకృతి ప్రసాదించిన అనేక పండ్లలో ఏది తినాలో, ఏది తినకూడదో వంటి విషయాలపై సరైన అవగాహన ఉండాలి. రోజువారీ ఆహారంలో సపోటా పండును మాత్రం తప్పనిసరిగా తినాలి. ఇందులో సహజ ఫైబర్ అధికంగా ఉంటుంది. దీనిని తినడం వల్ల విటమిన్ ఎ, ఇ, సి, విటమిన్ బి కాంప్లెక్స్‌లు సమృద్ధిగా శరీరానికి అందుతాయి. అంతేకాకుండా జుట్టు, చర్మ సంరక్షణకు ప్రత్యేక పాత్ర పోషిస్తుంది.

అంతే కాకుండా బరువు తగ్గడం నుంచి మలబద్ధకం సమస్యల నివారణ వరకు సపోట దివౌషధంలా పనిచేస్తుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉన్నందున, ఇది సహజ జీర్ణ సమస్యల నివారిణిగా పనిచేస్తుంది. అందుకే మలబద్దకంతో బాధపడేవారు రోజూ ఒక సపోటా పండు తినాలి. కాబట్టి రోజూ అల్పాహారంతో ఒక పండు తినడం బెటర్. అప్పుడే అధిక ప్రయోజనం పొందుతారు.

సపోటాలో చాలా ఖనిజాలు కూడా ఉన్నాయి. ఎముకల ఆరోగ్యానికి అత్యంత అవసరమైన కాల్షియం కూడా ఇందులో సమృద్ధిగా ఉంటుంది. ఎముకలను బలోపేతం చేయడంలో ఉపయోగపడే ఐరన్, భాస్వరం వంటి ఇతర ఖనిజాలు కూడా ఈ పండ్లలో పుష్కలంగా ఉంటాయి.

ఎముకలకు మాత్రమే కాకుండా ఈ పండులో కండరాలు, కణజాలాలను బలోపేతం చేయడానికి అవసరమైన మూలకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. హార్ట్ బర్న్, గ్యాస్ హార్ట్ బర్న్ వంటి సమస్యలు ఉన్నవారికి దాదాపు ప్రతిరోజూ సపోటా ఔషధంలా పనిచేస్తుంది.

సపోటా తినడం వల్ల ఇందులోని టానిన్ అనే సహజ పదార్థం శరీరానికి అందుతుంది. ఫలితంగా కడుపు సంబంధిత సమస్యలను సులువుగా తొలగిస్తుంది. ఇది గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారికి మంత్రంలా పనిచేస్తుంది.

# వైట్ షుగర్, బ్రౌన్ షుగర్ మధ్య తేడా ఏమిటి?



పండుగ, పెళ్లి , శుభకార్యాలు, విజయం ఇలా ఏ సంతోషకరమైన సందర్భం వచ్చినా సరే ముందుగా గుర్తుకు వచ్చేది తీపి పదార్థం. నోరు తీపి చేయడానికి అందుబాటులో ఏదీ లేకపోతే కనీసం పంచదారతోనైనా నోరు తీపి చేస్తారు. రోజులో పంచదారను రకరకాలుగా వినియోగిస్తూనే ఉంటారు. తమ రోజువారీ దినచర్యలను చక్కెరతో ప్రారంభిస్తారు. అదే విధంగా రాత్రిని స్వీట్ తో ముగిస్తారు. ఎక్కువ మంది రోజు మొదలు పెట్టేది పంచదారతో చేసిన టీ, రాత్రి భోజనం తర్వాత స్వీట్లు తీసుకునే అలవాటు చాలా మందికి ఉంటుంది. అయితే ఎక్కువగా వైట్ షుగర్ ని ఉపయోగించడం సర్వసాధారణం. అయితే కొంతమంది బ్రౌన్ షుగర్‌ను ఉపయోగించడానికి ఇష్టపడతారు. గోధుమ, తెలుపు చక్కెర రెండూ చెరకు రసం నుండి తయారు చేస్తారు. అయితే ఈ రెండు చక్కెరలలో ఏది మీ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

గోధుమ, తెలుపు చక్కెర్లను ప్రాసెసింగ్ ఎలా చేస్తారంటే

చెరకు రసం నుండి నీరు, మలినాలను తొలగించిన తర్వాత మిగిలిపోయిన సుక్రోజ్ కి చెందిన క్రిస్టల్ రూపాన్ని తెల్ల చక్కెర అంటారు. ఇది ఫిల్టర్ చేయబడిన షుగర్. వాస్తవానికి సుక్రోజ్ అనేది మొక్కలలో సహజంగా కనిపించే ఒక మూలకం. ఇందులో 50 శాతం గ్లూకోజ్.. 50 శాతం ఫ్రక్టోజ్లు ఉంటాయి. బ్రౌన్ షుగర్ ప్రాసెసింగ్ విషయంలోకి వెళ్తే ఇది ప్రాసెస్ చేయని చక్కెర. ఇందులో మొలాసిస్ (మొలాసిస్, జిగట పదార్థం) ఉంటుంది. దీని కారణంగా దీని రంగు ఇసుక లేదా ముదురు గోధుమ రంగులో ఉంటుంది. బ్రౌన్ షుగర్ ను బెల్లం కలిపి తయారు చేస్తారు. అయితే వైట్ షుగర్, బ్రౌన్ షుగర్ రెండింటి రుచిలో కొంత తేడా ఉంటుంది.

**బ్రౌన్ షుగర్- వైట్ షుగర్ లో ఏది మంచిది.**

బ్రౌన్ షుగర్ లేదా వైట్ షుగర్ ఏది ఆరోగ్యానికి మంచిదనే విషయంలోకి వెళ్తే పోషకాల విలువలను పరిగణలోకి తీసుకుంటే తెల్ల చక్కెర కంటే బ్రౌన్ షుగర్ ఆరోగ్యకరమైనది. ఎందుకంటే తెల్ల పంచదార కంటే బ్రౌన్ షుగర్ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది.

అంతేకాదు బ్రౌన్ షుగర్ మంచి రుచిని కలిగి ఉంటుంది. ఇది వంటల రుచిని పెంచుతుంది. అంతేకాకుండా, తెల్ల చక్కెరతో పోలిస్తే ఇందులో పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. అందుకే బ్రౌన్ షుగర్ ఒక వ్యక్తికి చాలా మంచి ఆరోగ్యకరమైన ఎంపిక.

# వాలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలు



పరవాడ, (విశాఖ సమాచారమ్):పెందుర్తి నియోజకవర్గం, పరవాడ మండలం మరిడిమాంబ కళ్యాణమండపంలో సోమవారం గ్రామ-వార్డు వాలంటీర్ల మెరుగైన సేవలకు సేవా మిత్ర-సేవారత్న-సేవావజ్ర పురస్కారాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్, జడ్పిటిసి పిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పరవాడ ఉపసర్పంచ్ బండారు రామారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, జే సి ఎస్ కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, వార్డ్ మెంబర్లు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గౌరీపతి శాస్త్రికి - మహతీ సాహితీ సన్మానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహతీ సాహితీ సంస్థ రవీంద్రభారతిలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భముగా నిర్వహించిన కవిసమ్మేళనంలో పాల్గొని మాతృభాషపై చక్కని ప్రభోదగీతం (మేలుకో తెలుగోడ మేలుకోరా) వినిపించిన విశాఖపట్టణంకు చెందిన కన్నేపల్లి గౌరీపతి శాస్త్రి(వీరవతి)ని సంస్థ తరపున మామిడి హరికృష్ణ, సంచాలకులు, తెలంగాణా ప్రభుత్వ తెలుగు భాషా సంచాలకులు, ఆం.ప్ర. స్వర్ణనంది అవార్డు గ్రహీత సాధనాల వేంకటస్వామినాయుడు గార్ల చేతులమీదుగా ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నాళం శంకరం, కేంద్ర సాహిత్య అకాడమీ సలహాదారులు (తెలుగు విభాగం), మేక రవీంద్ర, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగు అభివృద్ధి సమితి, మహతి సాహితీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.అడిగొప్పుల సదయ్య, ప్రధాన కార్యదర్శి పార్ల వేణుగోపాలరావు, సంస్థ సభ్యులు యనమండ్ర వరలక్ష్మి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. వివిధ స్థానిక సంస్థలు, కవులు, స్థానికులు గౌరీపతి శాస్త్రిని అభినందించారు.

# పెందుర్తి నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ రాజకీయ పరిశీలకులుగా" మేడేటి"



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న పెందుర్తి నియోజకవర్గానికి రాజకీయ పరిశీలకులుగా నక్కపల్లి కి చెందిన జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ ను జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ శ్రీనివాసరావు సిఫార్సు మేరకు పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి నియమించారు. ఆదివారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో శంకర్ కు జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాసరావు, పార్లమెంట్ పార్టీ నాయకులు అన్నాజీ ల సమక్షంలో అందజేశారు. పెందుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, యూత్ కాంగ్రెస్ నాయకత్వాన్ని, మహిళలను ,అనుబంధ సంఘాలను కలుపుకొని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా శంకర్ స్థానిక విలేకరులకు తెలిపారు. తనపై నమ్మకంతో పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగత శ్రీనివాస్, పార్లమెంట్ పరిస్థితులు అన్నాజీ, జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# 23న ఇంద్రజాలికుల దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ ఇంద్రజాలికు డు పద్మశ్రీ .స్వర్గీయ సీనియర్ పి.సి.సర్కార్ జన్మదినాన్ని ప్రపంచ ఇంద్రజాలికుల దినోత్సవము గా జరుపుకుంటారు. ఫిబ్రవరి 23 ఆయన 111,వ జయంతి వేడుకలు ఘనంగా బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించ నున్నారు.ఫిబ్రవరి23 శుక్రవారం ఉదయం పది గంటలకు వేడుకలను విశాఖ వేలి స్కూల్ ప్రాంగణం లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్ పాల్గొని సర్కార్ ఫోటో కు పూల మాల వేసి నివాళులర్పిస్తారు...ఈ వేడుకల ల్లో భాగంగా గోపాలపట్నం వాసి సీనియర్. ఇంద్ర జాలికుడు ఎస్ కే.అన్వర్ బాషా మేజిక్ ప్రదర్శన నిర్వహిస్తున్నారు.

# అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం వైసిపి సిద్ధమా అని తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి సవాల్ చేశారు సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

వయస్సుకు గౌరవం ఇవ్వకుండా మా నాయకుడు చంద్రబాబు పై విమర్శలు చేయటం అంతవరకు సమంజసం అని అన్నారు.

ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో చర్చకు రాగలరా అని సవాల్ చేశారు 11లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ఉద్ధరించింది ఏంటి అని ప్రశ్నించారు పెట్టుబడుల సదస్సు పేరుతో 99 అగ్రిమెంట్లు చేసుకున్నారు ఎన్ని కంంపెనీలు పనులు ప్రారంభించాయో చెప్పగలరా అని అన్నారు

ఫ్యాన్ రెక్కలు విరిగిపోయే రోజులు దగ్గరకు వచ్చాయి

అని అన్నారు ఒక్క ఛాన్స్ అడిగి రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టారు ప్రతిపక్షాలపై కక్ష సాధించుకోడానికే సమయం వెచ్చించారు రౌడీ రాజ్యాన్ని ప్రజలే మడతపెడతారు.

వైసిపిలో ఇన్చార్జీలను 77 మంది ని మడత పెట్టావు ప్రజలు నిన్ను మడత పెడతారు జాగ్రత్త అని హెచ్చరించారు.

అభివృద్ధి పై చర్చ కు మేము సిద్ధం వైసిపి సిద్ధమా అని సవాల్ చేశారు మద్యపాన నిషేధం పేరుతో ప్రజలను మోసం చేసి గెలిచారు పైగా కల్తీ మద్యం తీసుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టారు అని అన్నారు జాబ్ కేలండర్ తెస్తానని చెప్పి మోసం చేశావు అని ఎద్దేవా చేశారు ఎఫ్ ఆర్ బి యమ్ పరిమితి దాటి పోయి అప్పులు చేశావు నక్కకి నాకలోకానికి వున్నంత తేడా వుంది జగన్ కి చంద్రబాబుకి అని అన్నారు సిపిఎస్ రద్దు చేస్తానన్నావు చేయలేదు..

పత్రికా ఫోటోగ్రాఫర్ పై దాడికి తెగబడ్డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు.

పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం జగన్ చేశాడు మత సంస్థల ఆస్తులను కబ్జా చేస్తున్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ లను కూడా మోసం చేశావు కుల కార్పొరేషన్ల కు నిధులు ఏవి ప్రజలు బుద్ధి చెప్పేరోజు దగ్గరలోనే వుంది అని హెచ్చరించారు.

# ప్రతి గడపగడపకు సైతం ఆప్యాయంగా పలకరిస్తూ కొనసాగిన ఎంవీవీ సత్యనారాయణ పాదయాత్ర



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ,తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు 43వరోజు సోమవారం పాత వెంకోజీ పాలెం, ప్రాంతాలలో వార్డ్ కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య గిరిబాబుతో కలిసి పాదయాత్ర నిర్వహించామని, కొండ ప్రాంతాలకు సైతం ప్రతి గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు.

ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో 43రోజుల నుండి ప్రజాసమస్యలు తెలుసుకొనందుకు పాదయాత్ర చేస్తున్నామని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీలను 100% నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను 100 కి 100% నెరవేర్చి ఈరోజు ప్రజల మన్నలను పొందుతున్నారన్నారు. సోమవారం ప్రతి గడపగడపకు వెళ్లిపాదయాత్రగా వెళ్లి వారి సమస్యలను అడగగా మాకు ఏ విధమైన సమస్యలు లేవని మరల ఏపీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించే దిశగా సమిష్టిగా ఆయనకే మద్దతుపలుకుతామని ప్రజలు అంటున్నారన్నారు.

కార్యక్రమంలో మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలపై నిరసన ర్యాలీ



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** తమ న్యాయమైన సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ మండల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో భారీ ర్యాలీ నిరసన రాస్తారోకో మానవహారం కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆ సంఘ అధ్యక్షుడు గంజి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మొదట రావి కమతం జడ్పీ హైస్కూల్ నుంచి ర్యాలీ గా ప్రారంభమై నాలుగు రోడ్లు కూడా నుంచి ఆంజనేయ స్వామి ఆలయం వరకు కొనసాగింది, అనంతరం నాలుగు రోడ్లు కూడా వద్ద మానవహారంగా ఏర్పడి ధర్నా రాస్తా రోకో కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం 13 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు గంజి శ్రీనివాసు కార్యదర్శి వియ్యపు శ్రీని వాసులు మాట్లాడుతూ దివ్యాంగులకు 6000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలి బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాలి ఐదు లక్షల వరకు బ్యాంకు రుణాలు ఇప్పించాలి. దివ్యాంగ్ వివాహాలకు సంబంధించి మూడు లక్షలు వరకు నగదు ప్రోత్సాహం ఇవ్వాలి ఇల్లు నిర్మించుకునేందుకు స్థలం స్కీములు మంజూరు చేయాలి 70 శాతం పైబడి ఉన్న వికలాంగులకు స్కూటీలు మూడు చక్రాల వాహనాలు అందజేయాలి తదితర అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటాను

### ప్రభుత్వ పథకాలు మరింత చేరువ చేస్తాను నూతన కలెక్టర్ విజయ సునీత





**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ విజయ సునీత స్పష్టం చేసారు. సోమవారం జిల్లా రెండవ కలెక్టర్ గా ఆమె చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా తనను కలసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, గొప్ప సంస్కృతీ, సంప్రదాయాలు, చరిత్రతో పాటు అల్లూరి లాంటి మహనీయులు నడచిన ఈ నేలలో, ఈ జిల్లాకు కలెక్టర్ గా భాద్యతలు స్వీకరించటం అదృష్టంగా, గర్వంగా ఉందన్నారు. తన కెరీర్ పరంగా ఒక గ్రామీన డివిజన్ లోనే ప్రారంభం అయిందని, అదేవిధంగా గ్రామీణ వాతావరణం, గిరిజన ప్రజలకు సేవ చేయగలిగే అత్యున్నత పదవి జిల్లా కలెక్టర్ గా పని చేయటానికి రావడం ఒక అపురూపమైన అవకాశంగా భావిస్తున్నాని వివరించారు. ఈ అవకాశాన్ని నేను వినియోగించుకుని ఇక్కడ ఈ ప్రజల అవసరాల మేరకు వారి కావాల్సినటువంటి పథకాలు మరింత చేరువ చేయడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా రి ఆర్గనైజేషన్ తర్వాత అల్లూరి సీతారామరాజు జిల్లా కొత్తగా అవతరించడం, జిల్లా కలెక్టర్ ను ప్రజలు స్వయంగా కలిసి వారి సమస్యలు చెప్పుకోవడానికి ఒక మంచి అవకాశం ఏర్పడిందని, ఈ జిల్లాకు ఒక మహిళా కలెక్టర్ గా మొదటి సారిగా రావడం మంచి అవకాశంగా భావించి వారందరికీ కూడా నా తరఫున సేవ చేయడానికి ప్రయత్నిస్తానని స్పష్టం చేసారు. జిల్లాలో మెరిట్స్, అవకాశాలు ఇతర మౌలిక సదుపాయాలు వ్యవస్థలో లోపాలు అధ్యయనం చేసి వాటిని అధిగమించడానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ ప్రాంతం మీద అవగాహన పెంచుకున్న తర్వాత తప్పనిసరిగా ఇక్కడ కావాల్సినటువంటి అవసరాల మేరకు గత కలెక్టర్ సుమిత్ కుమార్ కొనసాగించిన మార్గంలోనే నా ప్రయత్నాన్ని కూడా కొనసాగిస్తానని అన్నారు. ఇతర డిపార్ట్మెంట్స్ వ్యవహారాలకు సంబంధించి ప్రత్యక్షంగా ఒక్కొక్క డిపార్ట్మెంట్ ద్వారా ఫీడ్బ్యాక్ తీసుకున్న తర్వాత, ఆయా డిపార్ట్మెంట్ హెడ్ ద్వారా మాట్లాడి ప్రత్యేక దృష్టి పెట్టి ఒక కార్యాచరణ ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.

మొదటి పోస్టింగ్ లోనే 2009 ఎలక్షన్ నిర్వహించడం జరిగిందని, ఆ అనుభవంతో రానున్న జనరల్ ఎలక్షన్స్ ప్రశాంతంగా నిర్వహిస్తానని చెప్పారు. ఐతే ఎన్నికలకు సంభందించి ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల మీద అవగాహన పెంచుకొని కాలానుగుణంగా ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు అనుసరించి ప్రణాళిక బద్ధంగా ముందుకు వేల్తామన్నారు. ముఖ్యంగా మన జిల్లా పూర్తిగా రిమోట్ ఏరియా కాబట్టి ఇక్కడ ఇతర జిల్లాలతో పోలిస్తే తప్పనిసరిగా ఒక ప్రత్యేకమైనటువంటి కార్యాచరణ ప్రణాళిక అవసరం అని అభిప్రాయం వ్యక్తం చేసారు. కచ్చితంగా కమ్యూనికేషన్ రవాణా రెండు విషయాల మీద దృష్టి పెడతామన్నారు.

# మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవము, కార్యక్రమంలో పాల్గొన, అన్నసమారాధన చేసిన ఎంవీవీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్థానిక జీవీఎంసీ 9వ వార్డు జోడుగుళ్ల పాలెంలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా 2 వ రోజు సోమవారం జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్లమెంట్ సభ్యులు, తూర్పు వైసిపి సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ. మరియు వార్డు కార్పొరేటర్ ఉమ్మిడి స్వాతి దాస్ తో కలిసి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకొని అమ్మవారికి వేకువజాము నుండి విశేష హోమములు, యంత్ర సహిత ధృవమూర్తి ప్రతిష్ట, దర్పదర్శనము,తొలిదర్శనము పూర్ణాహుతి స్వస్తి ఆలయ ప్రధాన అర్చకులచే నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌరవనీయులు ఎంవీవీకి ఆలయ ప్రధాన అర్చకులు దర్శనానంతరము తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం నుండి అన్న సమారాధన కార్యక్రమం లో ఆయన పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో ఉమ్మిడి దాస్, దూడ అప్పన్న,అధిక సంఖ్యలో మహిళలు భక్తులు జోడు గుళ్లపాలెం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాబోయే ప్రజాప్రభుత్వంలో పాఠశాల విద్యాశాఖ పరిధిలోని సమగ్రశిక్షాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సమగ్రశిక్షా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. విశాఖ నార్త్ శంఖారావం సభకు ముందు వారు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న డేటాఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐసి కోఆర్డినేటర్లు, మండల లెవల్ అకౌంటెట్స్, మెసెంజర్స్, సిఆర్ఎంటిలు, సహిత విద్యా రిసోర్స్ పర్సన్లు, భవిత ఆయ, ఫిజియోథెరపిస్టులు, హైస్కూలు, అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో పనిచేస్తున్న సిబ్బంది, కస్తూరిబా స్కూళ్లలో పనిచేస్తున్న సిబ్బంది, రాష్ట్ర కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కలిపి మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 25వేలమంది ఉన్నారు. ఎలాంటి ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత లేకుండా తక్కువ వేతనాలతో పనిచేస్తూ పెరిగిన ధరలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించడం లేదు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, పెన్షన్ సదుపాయం లేదు. సమగ్రశిక్షాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయడంతోపాటు పెన్షన్ సదుపాయం కల్పించాలని వారు కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమగ్రశిక్షా కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలపై ఆయా సంఘాలతో చర్చించి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

# రాయగడ రోడ్డులో ఈశానేశ్వర స్వామి నూతన ఐస్ ప్లాంట్ ను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం ప్రధాన రహదారి రాయగడ రోడ్డులో అర్టిఓ కార్యాలయం ఏదరంగా వైసీపీ సీనియర్ నాయకులు సిరిపురపు ప్రకాష్ కుటుంభం చే నూతనంగా నిర్మించిన ఈశానేశ్వర స్వామి నూతన ఐస్ ప్లాంట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు నేడు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రకాష్ కుటుంబ సభ్యులతో పాటు కలిసి ఘనంగా ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారం సమృద్ధిగా సాగాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఎక్స్ వైస్ చైర్మన్ బెలగాం జయబాబు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 22 నుండి శ్రీ క్షేత్రంలో అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 22వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ,ఉమాదేవి దంపతులు పేర్కొన్నారు .ఈరోజు ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవ ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 23వ తేదీ ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ,అనంతరం,సాయంత్రం నాలుగు గంటలకు తిరువీధి, ఎదురుకోలు ఉత్సవం ,24వ తేదీ ఉదయం 9 గంటలకు 1008 తులసి మొక్కలతో శ్రీ బృందావన తులసి వనార్చన ,సాయంత్రం 6 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం ,25వ తేదీన ఐశ్వర్య శ్రీనివాస హవనం,26వ తేదీ ఉదయం తిరుప్పావడ సేవ,సాయంత్రం గరుడోత్సవం,27వ తేదీ మహా పూర్ణాహుతి ,శ్రీచక్రస్నానం,రాత్రి 8గంటలకు ఏకాంత సేవ ఉంటాయని భక్తులందరూ స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.వి.ఆర్ ఆహార యోజన కార్యక్రమం ప్రారంభం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పేదవాడికి కడుపు నిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో సోమవారం రైల్వే స్టేషన్ సమీపంలోని భీముని గుమ్మం వద్ద ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు "ఎం.వి.ఆర్ ఆహార యోజన" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా భీముని గుమ్మం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మనసున్న మారాజుగా ఎంవిఆర్ ఒక్క రూపాయి కే మధ్యాహ్న భోజనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ముత్యాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పేదవాడి ఆకలి తీర్చటం, లేని వాడి కడుపు నింపడం, ఇదే నిజమైన మాధవ సేవ అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు, ఎంవిఆర్ సంజు టీం సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చెయ్యడం జరిగింది.

## 'అనకాపల్లి' పేరుతో త్వరలో సినిమా

### సినీ దర్శకులు నక్కిన త్రినాధరావు వెల్లడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సొంత నిర్మాణ సంస్థ నక్కిన నరేటివ్స్ బ్యానర్‌టట 'అనకాపల్లి' పేరుతో కొత్త చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు ప్రముఖ సినీ దర్శకులు నక్కిన త్రినాధరావు ప్రకటించారు. శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నటీ నటుల ఎంపిక (అడిషన్స్), చిత్రీకరణ అనకాపల్లిలో జరుగుతుందన్నారు. తన సినీ జీవిత ప్రస్థానానికి బీజం పడింది శ్రీగౌరీ గ్రంథాలయం లోనేనని స్పష్టం చేశారు. సినిమాలకు సంబంధించిన పుస్తకాలు గ్రంథాలయంలోనే చదువు కున్నానని చెప్పారు.. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల పోటీ పరీక్షలు, వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు గ్రంథాలయంలో నిర్వహిస్తుండడం వల్ల చాలా మందికి ఉపాధి దక్కుతుందన్నారు. విద్యార్థుల ఆలోచనలు, పాఠకుల మనోగతం, మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రంథాలయంలో భాగస్వామ్యం చేస్తూ శ్రీ గౌరీ ఈగ్రంథాలయంగా తీర్చిదిద్దడం అభినందనీయమని సినీ దర్శకులు త్రినాధరావు అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, శ్రీ జగన్నాథస్వామి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ దాడి ఈశ్వరరావు, సినీ నటుడు బాలాజీ బద్రీనాథ్, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), బొడ్డేడ జగ్గఅప్పారావు, కాండ్రేగుల సురేష్, శీలా జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నక్కిన త్రినాధరావును గ్రంథాలయం కార్యవర్గం ఘనంగా సత్కరించింది.

## నేటి నుండి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రతిష్ఠ శత జయంతి మహోత్సవాలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠ శతజయంతి మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నట్టు శతజయంతోత్సవాల కమిటీ చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1914లో పట్టణంలోని వైశ్యులు శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం నిర్మించాలని నిర్ణయించి విరాళాల సేకరించి ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అప్పటికే పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో ప్రప్రదంగా అమ్మవారి ఆలయం నిర్మాణం జరిగిందని, అనంతరం జరిగిన అమ్మవారి ఆలయం ఇదేనని అన్నారు. ఐదు ఎకరాల విస్తీర్ణం స్థలంలో నిర్మించిన ఆలయమని ఆలయ నిర్మాణానికి 11 సంవత్సరాలు పెట్టిందని ఆయన తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయం లో అమ్మవారి శక్తి ద్విగినీకృతమవుతుందన్నారు. అమ్మవారి చల్లని చూపు పట్టణానికి ఉంటుందన్నారు. సంవత్సరం పొడవునా ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 90 లక్షల రూపాయల వ్యయంతో అమ్మవారికి వెండి రథం తయారవుతుందని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈనెల 20వ తేదీన భీష్మ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున 108 మంది మహిళలచే 108 కళాశాలతో శోభాయాత్ర జరుగుతుందన్నారు అలాగే విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం పరిషత్ దీక్షాధారణ నివేదన తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు, 21, 22 తేదీలలో అమ్మవారికి నీరాజనం మంత్ర పుష్పములు, కుంకుమ పూజలు నిత్యార్చనలు జరుగుతాయి అన్నారు. 23వ తేదీన 1008 గాజులతో సహస్రనామార్చన నీరాజన మంత్రపుష్పాలు, ఒకటవ పౌర్ణమి రోజున నగర సంకీర్తన గోపూజ అమ్మవారిక అభిషేకం నవకాలాస సనపనం హెూమ కార్యక్రమం నీరాజని మంత్ర పుష్పములు తీర్థప్రసాద వితరణ ప్రవచనములు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమాలు అర్చక ఎగ్జామినర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత రేజేటి రామాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించబడతాయన్నారు.

ఉత్సవ కమిటీ కో చైర్మన్ డాక్టర్ శేషు కుమార్ మాట్లాడుతూ అమ్మవారి ఆలయంలో ప్రతి సంవత్సరం అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కంచి కామకోటి పీఠాధిపతులు ఆలయానికి వచ్చి భక్తులకు అనుగ్రహం కల్పించారు అన్నారు. ప్రతి సంవత్సరం పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని, అలాగే 200 మందికి నారాయణ సేవ నిర్వహిస్తున్నామన్నారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘ కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ పైకి పుప్పల శ్రీనివాసరావు, మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు లక్షల రూపాయలు విద్యావేతనాలు విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. అలాగే ఆధ్యాత్మిక సాంస్కృతి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సిద్ధి లింగేశ్వర దేవస్థానం చైర్మన్ నుదురుపాటి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## శారీరకంగా మానసికంగా ఆర్థికంగా సాంఘికంగా కూడా ఉంటేనే నిజమైన ఆరోగ్యం: టి కామేశ్వరావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజా ఆరోగ్య వేదిక మరియు ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల జరిపిన సర్వే రిపోర్టు విడుదల చేయడం జరిగింది.

ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ కామేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేయడం జరిగింది ఈ సర్వేలో వెల్లడైన విషయాలను తెలియజేశారు.

జాతీయ స్థాయిలో ఆరోగ్యం కోసం ప్రజలు తనజేబు నుంచి ఖర్చు పెడుతున్న శాతం 48.8 మన రాష్ట్రంలో దేశ సగటు కన్నా ఎక్కువ 67.2% ప్రజల జేబునుంచి ఖర్చు పెడుతున్నారు అంటే ఆరోగ్యశ్రీ గాని ఇతర హెల్త్ కార్డులు గాని ప్రభుత్వ హాస్పిటల్ గానీ కాకుండా ప్రజలు తమజేబు నుంచి ఖర్చుపెట్టే శాతం ఇది. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగే తరుణంలో ప్రజల జేబుల నుంచి ఇంత ఎక్కువ ఆరోగ్యానికి ఖర్చు పెట్టడం అనేది పౌష్టికాహారం తీసుకోవడానికి ఈ ఖర్చు అడ్డంకి అవుతుందని తద్వారా రోగుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

దీన్ని అధికమించాలి అంటే ఆరోగ్యం ఒక హక్కుగా పరిగణించాలని ప్రభుత్వ వైద్యాన్ని మరింత బలోపేతం చేయాలని దానికి సంబంధించిన నిధులు విడుదల చేయాలని ప్రాథమిక ఆరోగ్యం పైన దృష్టి పెట్టి దాన్ని బలోపేతం చేసి ఆయా కేంద్రాల్లో పర్మనెంట్ ప్రాతిపదికంగా ఉద్యోగాలు నియమించాలని ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్యం పైన నమ్మకం కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ నాయకులు చంద్రమౌళి మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా ఆర్థికంగా సాంఘికంగా కూడా ఉంటేనే నిజమైన ఆరోగ్యమని ప్రభుత్వ రంగ మందుల కంపెనీల బలోపేతం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు పౌష్టికాహారం పైన సరైన అవగాహన సదస్సులు వినియోగించే విధంగా సర్క్యూజ్ ఇవ్వాలని ప్రభుత్వ ప్రైవేటు హాస్టల్స్ లో సరైన పౌష్టికాహారం పై సరైన నిఘా పర్యవేక్షణ ఉండాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రజా ఆరోగ్య వేదిక కమిటీ మెంబర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పొలిటికల్ పార్టీని కలుస్తున్నామని ఎలక్షన్లో వాళ్ళ మేనిఫెస్టోలో పెట్టమని పొలిటికల్ పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు.

## సమత కళాశాలలో నెట్‌బాల్ విజేత

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రాయూనివర్శిటీ టీమ్ కం సెలక్షన్స్ నెట్‌బాల్‌లో సమత కళాశాలలో చదువుతున్న ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థి జైచంద్ర ఆంధ్రాయూనివర్శిటీ నెట్‌బాల్ టీమ్‌కి సెలక్ట్ అయ్యాడు. దీనికి కళాశాల డీన్ విజయ్‌రవీంద్ర, సెక్రటరి రవీంద్ర, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డా. జి.శ్రీనివాసరావు, కళాశాల హెచ్‌ఓడీ డా. మాధవిలత, డా. రమేష్, కళాశాల వ్యాయామ విభాగాధిపతి జి.రామకృష్ణ జైచంద్రకు అభినందనలు తెలిపారు.



## నేడు స్వామి పరమార్థదేవ్ జీ ఆధ్వర్యంలో యోగ ప్రత్యేక కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జార్జ్ క్లబ్ లో అనకాపల్లి జిల్లా భారత స్వాభిమాన ట్రస్ట్ పతంజలి యోగాసమితి అధ్యక్షులు భీ శెట్టి దొరమ్మ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "యోగా చేద్దాం ! రోగాలు లేకుండా జీవిద్దాం! కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ట్రస్ట్ అధ్యక్షుడు భీశెట్టి. దొరమ్మ నాయుడు కోరారు. మంగళవారం ఉదయం 5:30 నుండి 7:30 వరకు పట్టణ పరిసర ప్రాంతాల నుంచి సుమారు 500 మంది పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే పరమ పూజ్య స్వామి యోగర్షి రామ్‌దేవ్ జీ మహారాజ్, ఆచార్య బాలకృష్ణ జీ ఆశీస్సులతో, భారత్ పతంజలి యూనిట్ అధ్యక్షుడు స్వామి పరమార్థదేవ్ జీ,లత్ దేవ్ జీ వారి సమక్షంలో యోగా క్లాసు హెూమం మొక్కలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉచిత యోగా శిక్షణాకార్య క్రమాన్ని యోగ సాధకులు యోగ అభిమానులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు . అందరికీ ఉపయోగపడే విధంగా వినియోగించు కోవాలని ఆయన కోరారు. జార్జ్ క్లబ్ ప్రతినిధులు బిఎస్ఎం కె జోగి నాయుడు, బుద్ధ కాశీ విశ్వనాథం, చవితిన నర్సింగరావు, ఆళ్ల సూర్య రామకృష్ణ పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభ పాటవాలతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన పూర్వీ రజాక్ ను అభినందించిన ఎంవీవీ సత్యనారాయణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ లాసన్స్ బె కాలనీ ప్రాంతానికి చెందిన పూర్వీ రజాక్ ను బుక్ ఆఫ్ రికార్డ్స్ సూపర్ టాలెంటెడ్ కిడ్ గా ఇటీవలే పేరుగాంచింది. ఈ మేరకు సోమవారం విశాఖ లాసన్స్ బే కాలనీ విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయ క్యాంపు కార్యాలయంలో పూర్వి రజాక్ తల్లితో పాటుగా మర్యాదపూర్వకంగా విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంవీవీ రజాక్ ను అభినందించారు. 12 సంవత్సరాల వయసుగల పూర్వీ రాజాకు కళా సాహిత్యము క్రీడరంగంలో తనదైన ముద్రవేసింది అని ఆమె తన మూడు సంవత్సరాల వయసులో మొదటి అవార్డు గెలుచుకుందని అనంతరం మల్టీ టాలెంటెడ్ గా అనేక అవార్డులు గెలుచుకోవడం హర్షనీయమన్నారు. స్కూలు, ఇంటర్ స్కూల్,డిస్ట్రిక్ట్ నేషనల్ ఇంటర్నేషనల్ స్థాయిలో ఆర్ట్ కరాటే ఎలక్ట్రికల్ 300 కంటే ఎక్కువ అవార్డులు బహుమతులు గెలుచుకుందని ఈమే పేరును ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2022లో నమోదు చేసిందని రచయిత్రి, కళాకారుని, కవయిత్రి,వక్త,కరాటే, నిపుణురాలు, సామాజిక కార్యకర్తగా విజయాలు సాధించి బంగారు పతక విజేతగా నిలబడటం మన ప్రాంతానికి ఎంతో గర్వకారణమని గౌరవనీయులుసెంవీవీ కొనియాడారు. ఆమెను అభినందించిన వారిలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు,బోణి శివరామకృష్ణ, 22వ వార్డు వైసిపి ఇన్చార్జి పీతల గోవిందు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల కోసం రెడ్డి శాంతమ్మ సాధించిన విజయం ఇది...డిప్యూటీ సీఎం

**పాతపట్నం:** సంకల్పం మంచిదైతే దేవుని దయ కూడా తోడవుతుందనడానికి 265 కోట్ల రూపాయల జలజీవన్ నిధులతో నిర్మాణం జరుపుకోనున్న పాతపట్నం మంచి నీటి పథకమే గొప్ప ఉదాహరణ అని ఉప ముఖ్యమంత్రి (పంచాయతీ రాజ్) బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఉద్దానం మంచినీటి పథకాన్ని రూ.740 కోట్లతో శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రే ప్రారంభించి, చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించారని చెప్పారు. పాతపట్నం నియోజక వర్గ ప్రజలకు తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే మహత్తర క్రతువు .265 కోట్ల విలువైన మంచి నీటి పథకాన్ని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ తో కలిసి ఫొటో ఎగ్జిబిషన్ తిలకించి, ప్రాజెక్ట్ మ్యాప్ లను పరిశీలించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాగువాడలో 265 కోట్ల ఈ బృహత్తర తాగునీటి ప్రాజెక్టును శంకుస్థాపన చేయడం తనకు దక్కిన గొప్ప గౌరవం అన్నారు. హిరమండలం రిజర్వాయర్ నుంచి ఉద్దానం ప్రాంతానికి వంశధార జలాలను పంపించి ముఖ్యమంత్రి జగన్ ఈ ప్రాంత ప్రజలకు అపర భగీరథుడు అయ్యారన్నారు. 448 గ్రామాలకు లబ్ధి చేకూరే ఈ పథకం గురించి గడిచిన ప్రభుత్వాలు కనీస ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం రెడ్డి శాంతమ్మ సాధించిన విజయం ఇదనీ, మంచినీటి పథకాన్ని పట్టుబట్టి సాధించిన స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కిడ్నీ రోగుల కష్టాలు విని వాటికి శాశ్వత పరిష్కారం చూపించిన ఈ ప్రభుత్వాన్ని



ప్రజలు మరోసారి పెద్ద ఎత్తున ఆశీర్వదించాలని బూడి ముత్యాలనాయుడు కోరారు. రానున్న ఏడాదిలోగానే గొట్టా బ్యారేజీ ద్వారా లిఫ్టులు ఏర్పాటు పూర్తి చేసి, వంశధార రిజర్వాయర్ ను పూర్తిస్థాయిలో నింపి, మన వాటా జలాల 19 టిఎంసిల నీటిని సద్వినియోగం చేసుకొని శ్రీకాకుళం జిల్లాను అపర అన్నపూర్ణ జిల్లాగా మారుస్తామని చెప్పారు.

పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి మాట్లాడుతూ..ఇచ్చిన మాట కన్న, వాగ్దానం కన్నా మరింత ఎక్కువ చేసిన మంచి మనసున్న నేత సిఎం జగనని ఉద్దానానికి మంచి నీరు మా నియోజక వర్గం మీదుగా వెళుతుంది..మాకు కూడా దాహార్తి తీర్చండన్నా.. అని సీఎంను అడిగితే మంచి మనసుతో వెంటనే రూ.265 కోట్లు మంజూరు చేశారు. ఈ రోజు శంకుస్థాపన జరిగింది. ఏడాదిలో ప్రాజెక్ట్ పూర్తి అవుతుంది.

ఎంత గొప్ప మంచి పని చేసిన తృప్తి తనకు దక్కిందన్నారు.

నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ అందరి లక్ష్యం ఒకటై కృషి చేస్తే ఫలితం ఫలితం ఘనంగా ఉంటుందని, జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఇటువంటి ప్రాజెక్టులు పుష్కలంగా రూపుదిద్దుకుంటున్నాయని,జిల్లాలో ఉద్దానం మంచినీటి పథకం, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, మూలపేట పోర్టు, వంశధార రిజర్వాయర్ కోసం లిఫ్ట్, ఇప్పుడు రూ.265 కోట్లతో పాతపట్నం మంచినీటి పథకం ఇలా జిల్లాకు మంచి రోజులు తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిదే అన్నారు.

కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఎస్ఈ టి.శ్రీనివాస్ ప్రసాద్, డిఆర్డిఏ పిడి విద్యాసాగర్, ఈఈ జి.జే.బెనహర్, డిప్యూటీ జెడ్పి సీఈవో అర్.వెంకట్రామన్, పేరాడ తిలక్, పలువురు ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రాజెక్ట్ గురించి క్లుప్తంగా**

**448 గ్రామాలకు లబ్ధి :** పాతపట్నం నియోజకవర్గంలో రాబోయే 80 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా రూ.265 కోట్లతో ఈ ప్రాజెక్టునకు రూపకల్పన చేశారు. ఏడాదిలో నిర్మాణం పూర్తి చేసి మూడు లక్షల మందికి ఒక్కొక్కరికీ రోజుకి 55లీటర్ల తాగునీరు అందించడమే ఈ ప్రాజెక్టు ఉద్దేశం. 0.289 టీఎంసీల నీటితో మెళియాపుట్టిలో 153 గ్రామాలు, పాతపట్నంలో 112, హిరమండలంలో 59, కొత్తూరులో 64, ఎల్ఎన్ పేటలో 60 గ్రామాలకు ఈ ప్రాజెక్టు ద్వారా మేలు జరగనుంది. ఇందుకోసం 9,84,536 ఆర్ఎంటీ పైపులైన్ల ద్వారా దాదాపు 900 కిలోమీటర్ల మేర పైపు లైన్లు, 40 వరకు వివిధ రకాల సంపు, ఓవర్ హెడ్ బేలన్సింగ్ రిజర్వాయర్లు, 56పంపు సెట్లు ఏర్పాటు చేయనున్నారు.

# అధిష్టాన నిర్ణయమే శిరోధార్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి



**చింతపల్లి/అల్లూరి సీతారామరాజు (విశాఖ సమాచారమ్):** అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కిటుముల సర్పంచ్ గెమ్మేల రమణమ్మ అన్నారు. గ్రామపంచాయతీ లో సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, గ్రుహ సారథులు, ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధిష్టానం నిర్ణయమే శిరోదార్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్ని రకాలుగా ప్రలోభాలు పెట్టిన వాటికి లొంగకుండా వైకాపా ప్రభుత్వంలో ఇంటింటికి అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. అంతిమంగా అధిష్టానం నిర్ణయమే శిరోదార్యంగా పార్టీ టిక్కెట్లు ఎవరికి కేటాయించిన వైసీపీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలో 175 స్థానాలకు 175 స్థానాలు వైసిపి కైవసం చేసుకునే విధంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని హామీ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రికార్ డైరెక్టర్ లోవ రాజు మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు కార్యక్రమం ప్రతి ఒక్క కుటుంబానికి వరమన్నారు. పథకాలు అందుకున్న ప్రతి కుటుంబం మరలా వైకాపాను అధికారం లోకి రావాలని ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు వనము పోతురాజు, సుర్ల అప్పారావు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి శివ పాల్గొన్నారు.

# జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కరువు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో వైసీపీ పరిస్థితి నానాటికి దిగజారుతున్న జగన్ మోహన్ రెడ్డి మాత్రం మీ బిడ్డ 30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటారని బింకాలు పలుకుతున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై ఘాటుగా విమర్శలు చేశారు. రానున్న ఎన్నికలలో వైసిపి ఘోరంగా ఓడిపోతుందని అనేక సర్వేలు సొంత సర్వేలు ఐ ప్యాక్ టీం సర్వేలు స్పష్టం చేస్తుండడంతో జగన్ లో అసహనం పెరిగిపోయి పత్రిక విలేకరులపై ముఖ్యంగా ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై వైసిపి మూకలతో స్వయంగా జగన్ రెడ్డి ఉసిగొల్పడం ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి తగదని ఇంతటి దౌర్జన్యాన్ని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించవలసిన అవసరం ఉందని వెంకటరావు అన్నారు. రాష్ట్రంలో పోలీసులు శాంతి భద్రతలు కాపాడవలసిన పోలీసులు ఎదుట శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్న అధికార పార్టీకి అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని వెంకటరావు మండిపడ్డారు. జగన్ రెడ్డి అరాచక విధ్వాంసాలతో దోపిడీలు రాష్ట్ర ప్రయోజనాల దెబ్బతీయడం వంటి చర్యలను ప్రజలు కనిపెడుతూనే ఉన్నారని, గతంలో 1989లో ఎన్టీఆర్ ని ఓడించిన తెలుగు ప్రజలు 1994లో కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తీర్పునిచ్చారని, కక్షలు కార్పణ్యాలు అధికారంలో ఉన్నవారికి మేలు చేయవని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో చోటు చేసుకున్న పరిణామాలు రుజువు చేయబోతున్నాయని, రానున్న ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేయడానికి అభ్యర్థుల దొరకక, జగన్ రెడ్డి తంటాలు పడుతున్నారని ఐదు సంవత్సరాలు అధికారం వెలగబెట్టిన పోటీ చేసే వారి కోసం వెతుక్కోవడం వైసిపి పార్టీ పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో తెలుస్తుందని వెంకటరావు ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో దొంగ ఓట్లతో గెలవచ్చునని ధీమాతోనే జగన్ రెడ్డి ఉన్నారని, మా ఓటర్లు వేరు అనే సకల శాఖ మంత్రి సజ్జల వంటి వారు చేసిన ప్రకటనలు ఈ కోణంలోనే చూడాలని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కమిషనర్ కు దొంగ ఓట్లపై తెలుగుదేశం పార్టీ,జనసేన,ఇతర పార్టీలు ఫిర్యాదులతో ఎన్నికల కమిషన్ లో కదలిక వచ్చిందని, గతంలో ఇటువంటి వాటికి వైసీపీకి సహకరించిన ఐఏఎస్ అధికారి గిరీష్,పోలీసు అధికారులను సస్పెండ్ చేశారని, అయినప్పటికీ పూర్తిస్థాయిలో ఓటర్ లిస్టులలో దొంగ ఓట్లు,వలసలు, చనిపోయినవారు, ఓట్లు ఎన్నికల అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన జిల్లా కలెక్టర్లు ఎన్నికల అధికారులు కఠినంగా వ్యవహరించడం లేదని దిగువ స్థాయి బిఎల్ఓ లు తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుకడు వేస్తున్నారని వెంకటరావు మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 3,4,5 తేదీలలో పల్స్ పోలియో



**విజయనగరం:** మార్చి 3 న నేషనల్ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా 3,4,5 తేదీలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. సోమవారం జేకేసి - స్పందన అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదేశించారు. మార్చి వ తేదీన మెగా వాక్సినేషన్ డ్రైవ్ గా 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. మార్చి 3 న మిగిలిపోయిన వారికి ఇంటింటికీ వెళ్లి 4,5 తేదీలలో పోలియో చుక్కలను వేయాలన్నారు. మారు మూల గ్రామాల్లో , కొండ ప్రాంతాల్లో, గిరిజన, మత్స్య కార ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని, బస్సు స్టాండ్ లోను, రైల్వే స్టేషన్ లోను పోలియో బూత్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే అన్ని ఆసుపత్రులలో కూడా పోలియో చుక్కలను వేయుటకు తగు ఏర్పాట్లను చేయాలన్నారు. 2వ తేదీనే అన్ని గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలని, వాలంటీర్ల ద్వారా, సచివాలయ సిబ్బంది ద్వారా సమాచారం ఇంటింటికీ వెళ్ళేలా చూడాలని అన్నారు. డి.ఆర్.డి.ఎ., మెప్మ ద్వారా డ్వాక్రా సభ్యుల, అంగన్వాడీల, ఆశ ల సహకారం తో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని జయప్రదం గావించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. వాక్సిన్ నిల్వల కోసం నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ శాఖాధికారులకు ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. భాస్కర రావు, డి.ఐ.ఓ డా. అచ్చుతవల్లి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వ వార్డు ధర్మానగర్ ప్రాంతంలో 19లక్షల 80 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం జీవీఎంసీ 55వార్డు కార్పొరేటర్ కె వి యస్ శశికళ గారు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా భాద్యతలు స్వీకరించిన తరువాత ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలులో భాగంగా మౌలిక వసతులు కూడా కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారని అలాగే ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండే విధంగా అంగనవాడి కేంద్రాలు మరియు సామాజిక నూతన భవనాలను కూడా నిర్మిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, రత్నాకర్, ఎడ్ల సిద్ధార్థ, గంగ మహేష్ , దుప్పలపూడిశ్రీను,55వార్డు సీనియర్ నాయకులు, సొండి సురేష్, బి శివప్రసాద్, మహేశ్వర రెడ్డి, వై వి యస్ రాజు,కరుణ,నాగలక్ష్మి,లక్ష్మి, అనురాధ, ఎం డి గౌస్ , జామి దాస్,బి మోహన్, కనక రాజు, పోలరాజు, క్రాంతి యువజన ప్రగతి మండలి సభ్యులు,జీవీఎంసీ అధికారులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కు చెపుదాం కు 182 వినతులు



**విజయనగరం:** జగనన్నకు చెబుదాంలో వివిధ సమస్యలపై ప్రభుత్వ శాఖలకు ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ఆయా ప్రభుత్వ శాఖలు తమకు సంబంధించి ఆన్‌లైన్‌లో పంపిన వినతులను పరిశీలించి వాటిపై స్పందించాలన్నారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల, మురళీ కృష్ణ, సి పి ఓ బాలాజీ , మెప్మ పి.డి సుధాకర్ రావు తో కలసి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 182 వినతులు అందాయి. రెవిన్యూ శాఖ సమస్యలపై 129 , డి.ఆర్.డి.ఏ. కు సంబంధించి 11, గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 12, జిల్లా పంచాయతీ విభాగానికి 07, గృహనిర్మాణ శాఖకు 07, జిల్లా ఆసుపత్రులకు సంబంధించి 03, ఏ.పి.విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించి 03 వినతులు, మున్సిపల్ శాఖకు 10 చొప్పున వినతులు అందాయి.

# జేకెసికు హెచ్ఓడిలు తప్పక హాజరుకావాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం (జెకెసి) కార్యక్రమానికి జిల్లాలోని హెచ్.ఓ.డిలు (శాఖాధిపతులు) తప్పని సరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున స్పష్టం చేశారు. ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైన, దిగువ స్థాయి సిబ్బందిని పంపినా సంబంధిత శాఖాధిపతులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం ఉదయం జెకెసి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, డి.ఎల్.డి.ఓ, పోలీస్, జీవిఎంసి అధికారులు భాగస్వాములై జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి 140 అర్జీలు అందగా, అందులో 67 వినతులు జీవిఎంసి, 17 వినతులు పోలీస్ శాఖవి కాగా, 56 వినతులు ఇతర శాఖలవి ఉన్నాయి. ప్రజల నుంచి వినతులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం జగనన్నకు చెబుదాం అని అన్నారు. ఇందులో వచ్చిన వినతులపై జిల్లా శాఖాధిపతులు నిబద్దతతో పని చేసి పరిష్కరించాలని సూచించారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, అలాగే పెండింగ్ అర్జీలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజా సమస్యలకు సరైన పరిష్కారం చూపనందునే అర్జీలు రీఓపెన్ అవుతున్నాయని, అటువంటి వాటిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని, రీఓపెన్, పెండింగ్ అర్జీలు ఇకపై పునరావృతం కారాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

**హెచ్ఓడిలు తప్పక హాజరుకావాల్సిందే**

జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి హెచ్ఓడిలు తప్పక హాజరుకావాల్సిందేనని కలెక్టర్ తేల్చిచెప్పారు. సోమవారం నిర్వహించిన జెకెసికి కొందరు శాఖాధిపతులు హాజరుకాకుండా దిగువ స్థాయి సిబ్బందిని పంపడం పట్ల కలెక్టర్ మండిపడ్డారు. ఇకపై శాఖాధిపతులు హాజరుకాకుండా ఇతర సిబ్బందిని పంపినా, శాఖాధిపతులు గైర్హాజరైన ఆయా శాఖాధిపతులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితిల్లో, ఇతర పర్యటనల సమయాల్లో జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతితో మాత్రమే శాఖాధిపతులకు మినహాయింపు ఉంటుందని కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, డి.ఎల్.డి.ఓ ఆర్. పూర్ణిమాదేవి, పోలీస్, జీవిఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రొటీన్, వే ప్రొటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కంమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# విశాఖ మ్యూజియం నిర్వహణను పటిష్ట పరచండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహావిశాఖ నగరంలో ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న విశాఖ మ్యూజియం ను మరింత పటిష్టంగా నిర్వహించాలని జీవీఎంసీ అధికారులను జివిఎంసి కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ తో కలసి విశాఖ మ్యూజియం ను సందర్శించి పరిశీలించారు.

ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ, విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా జరుగుచున్న మిలాన్ 2024 కార్యక్రమాలకు వివిధ దేశాల ప్రతినిధులు విశాఖ నగరానికి విచ్చేయుచున్నందున సందర్శనార్థమై, విశాఖ మ్యూజియం నందు మరమ్మతులు చేపట్టి నేటి నుండి పునః ప్రారంభించడం జరిగిందన్నారు. మరమ్మతులు చేపట్టి ఆధునీకరించిన మారిటైమ్, హెరిటేజ్ మ్యూజియంల పనులను పరిశీలించారు. దేశ,విదేశాల నుండి నిత్యం విహారయాత్రికులు, తీర్థ యాత్రికులు విశాఖ నగరంలో విహరిస్తూ విశాఖ మ్యూజియంను సందర్శిస్తున్నందున, హెరిటేజ్ మ్యూజియం నందు విశాఖ నగరానికి సంబంధించిన మంచి చిత్రాలను వేయించి ప్రదర్శించేలా ఏర్పాటు చేయాలని అదనపు కమిషనర్ కె.ఎస్ విశ్వనాథన్ కు కమిషనర్ సూచించారు. పురాతన విగ్రహాలను మరింత అందంగా ప్రదర్శించేందుకుగాను ప్రత్యేకించి ఫోకస్ లైట్లను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజును కమిషనర్ ఆదేశించారు. మ్యూజియం ఆవరణలో అందమైన మొక్కలను, నీడనిచ్చే పెద్ద మొక్కలను నాటి సుందరంగా తీర్చిదిద్దాలని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ దామోదర్ కు కమిషనర్ సూచించారు. మ్యూజియంలో చరిత్ర కలిగిన పురాతన వస్తువులు, విలువైన వస్తువులను నిత్యం గమనిస్తూ, పరిశుభ్రపరుస్తూ భద్రతా చర్యలు చేపట్టాలని క్యూరేటర్ రమణ ను ఆదేశించారు.

అనంతరం పాండురంగపురం సమీపంలో ఆఫీసర్స్ క్లబ్ పక్కన నిర్మాణంలో ఉన్న జీవీఎంసీ గెస్ట్ హౌస్ ను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజును కమిషనర్ ఆదేశించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో ఈఈ రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో భక్తాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ జరిగిన నెల రోజుల వ్యవధిలోనే యలమంచిలి టిడ్కోగృహా సముదాయంలో 11 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం,ఒకటిన్నర అడుగు ఏకశిల విగ్రహాలను ప్రతిష్ఠ చేశారు.ఆదివారం తెల్లవారుజామున నుండే శ్రీ రామ్ నగర్లో గల టిడ్కో గృహాల యజమానుల ఆధ్వర్యంలో ఏకశిల విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో జై శ్రీరామ్ జై జై రామ్ అంటూ తీన్మార్ డప్పు వాయిద్యాలతో భక్తులు అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపులో పాల్గొన్నారు.పండితులచే ఉదయం 10:30ని.లకు వేదమంత్రోచ్చారణల నడుమ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట చేశారు.మధ్యాహ్నం 12గం.ల నుంచి టిడ్కో గృహాల సముదాయంలో నిర్వహించిన భారీ అన్న సంతర్పణ కార్యక్రమంలో సుమారు 2000ల మంది పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించుకున్న వారిలో యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు,రామ్ నగర్ వార్డు కౌన్సిలర్ పడాల శ్రీను కావ్య, మరినీశ్వరరావు, వైసీపీ నాయకులు పిల్లా త్రినాధ్(డాక్టర్)లు ఉన్నారు.ఈ సందర్భంగా సాయంత్రం నుంచి ఏర్పాటు చేసిన కోలాటాలు,విజయనగరంకు చెందిన శ్రీ సత్యనారాయణ స్వామి వారి బృందం వారిచే ప్రదర్శించిన బాల నాగమ్మ చరిత్ర బుర్రకథ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. టిడ్కో గృహల యజమానులతో పాటుగా పరిసర ప్రాంత భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# "జగనన్నకు చెబుదాం"కు 88 వినతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కు 88 వినతులు వచ్చాయని జివిఎంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో, జివిఎంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ, అదనపు కమీషనర్ కె.ఎస్.విశ్వనాధన్ హజరైయ్యారు.

ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 88 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా రెండవ జోన్ కు 10, 3వ జోన్ కు 13, నాలుగవ జోన్ కు 09, 5వ జోన్ కు 10, ఆరవ జోనుకు 18, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 17 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగానికి 01, రెవెన్యూ విభాగమునకు 09, ప్రజా ఆరోగ్య విభాగమునకు 09, పట్టణ ప్రణాళిక విభాగమునకు 35, ఇంజినీరింగు విభాగమునకు 27, యు సి డి విభాగానికి 07 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి కమిషనరు అధికారులను ఆదేశించారు.

జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ గత వారంలో వచ్చిన వినతులు విభాగాల వారీగా ఎన్ని పరిష్కరించారని ఆరా తీసి, మిగిలినవి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు పి.రవికృష్ణరాజు, అదనపు కమిషనర్లు డా.వై.శ్రీనివాసరావు, డా.వి.సన్యాసి రావు, చీఫ్ మెడికల్ ఆఫీసరు డా.నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానరు సురేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, కార్యదర్శి పి.నల్లనయ్య, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డి.సి(ఆర్) ఎస్.శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజినీర్లు కృష్ణారావు, శాంసన్ రాజు, రామమోహనరావు, వేణుగోపాల్, కె.వి.ఎన్.రవి, గోవిందరావు, డిపిఓ చంద్రిక, బయోలజిస్ట్ సాంబమూర్తి, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పాత్రికేయులపై దాడులు అమానుష చర్య




**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** అనంతపురం జిల్లా రాప్తాడు లో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై చోటు చేసుకున్న దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్ వనరాజు అన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలో న్యూస్ కవర్ చేస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ పై ఆ పార్టీ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ చింతపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పాత్రికేయులు సోమవారం ప్రెస్ క్లబ్ నుండి పాత బస్టాండ్ వరకు అక్కడ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు రక్షణ కల్పించాలని కోరుతూ తహసిల్దార్ రాధాకృష్ణమూర్తి కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారానికే అటు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు మధ్య సంధానకర్తలుగా వ్యవహరించే విలేకరుల పట్ల వైసిపి నాయకులు విచక్షణ రహితంగా దాడులకు తెగబడడం అమానుష చర్య అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఏ పార్టీ కార్యక్రమాలకైనా, రాజకీయ పార్టీలకు అతీతంగా న్యూస్ కవరేజ్ కు వెళ్లే పాత్రికేయులపై రాజకీయ పార్టీలు వ్యక్తిగత దాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే పాత్రికేయుల లక్ష్యమన్నారు. ప్రభుత్వాలే తమకు భద్రత కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఎన్నికలపై పూర్తిస్థాయి అవగాహన అవసరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని, ఇందుకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. లోక్ సభ పరిధిలోని శాసనసభ నియోజక వర్గ ఏ.ఆర్.ఒ.ల రెండవ విడత శిక్షణ కార్యక్రమం సోమవారం ఉదయం ఏయూ కెమికల్ ఇంజినీరింగ్ బ్లాక్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా జాతీయ స్థాయి మాస్టర్ ట్రైనీలు ఎస్.కె. సేథియా, డా. మొహమ్మద్ రెహన్ రాజా, అతీక్ అహ్మద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరగనున్నాయని, ఇందుకు ఎన్నికల అధికారులకు పూర్తిస్థాయి అవగాహన అవసరమని అన్నారు. ఈ నెల 12 నుంచి ఐదు రోజుల పాటు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని, తద్వారా ఏఆర్ఓలు తమ సందేహాలను నివృత్తి చేసుకోగలిగారని గుర్తు చేశారు. ఈసారి కేంద్ర ఎన్నికల సంఘం కొత్తగా జారీచేసిన మార్గదర్శకాలు, సూచనలను తు.చ తప్పక పాటిస్తూ అధికారులు ముందుకు వెళ్లాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం ఎన్నికల అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు జాతీయస్థాయి మాస్టర్ ట్రైనీలు వచ్చారని, వారి శిక్షణలో ఎన్నికలు ప్రారంభం నుంచి ముగిసే వరకు కొనసాగాల్సిన పూర్తి ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్, విశాఖ, విజయనగరం, అనకాపల్లి, పాడేరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల జాయింట్ కలెక్టర్, ఏ.ఆర్.ఓలు తదితరులు హాజరయ్యారు.

ఆహ్వానం

ఆంధ్ర విశ్వకళా పరిషత్, తెలుగు విభాగం & సమైక్య భారతి
మరియు
ఆంధ్రా భవన్, ఖర్గపూర్ (ప్రైమరీ & సెకండరీ స్కూల్) నిర్వహణలో

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం - తెలుగు భాషా విశిష్టత - అంతర్జాతీయ సదస్సు

తేదీ: ఫిబ్రవరి 21, 2024
ఉ॥ 9:00 - 11:00 గం॥

ప్రారంభ సభ

వేదిక: సమావేశమందిరం, తెలుగు విభాగం, ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం

స్వాగతం : డా॥ అన్నంశెట్టి ఈశ్వరమ్మ, తెలుగు విభాగం, ఏ.యూ.
ప్రార్థనాగీతం : స్నాతకోత్తర విద్యార్థులు
సభాధ్యక్షులు : ఆచార్య జర్రా అప్పారావు
శాఖాధిపతి, తెలుగు విభాగం, ఏ.యూ.
ముఖ్య అతిథి : ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి
వైస్ ఛాన్సలర్, ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం.
విశిష్ట అతిథి : ఆచార్య ఏ. నరసింహారావు
ప్రిన్సిపాల్, ఆర్ట్స్ & కామర్స్ కళాశాల, ఏ.యూ.
గౌరవ అతిథి : శ్రీ తుర్లపాటి నాగభూషణరావు,
ఎడిటర్, ఛానల్-5 a.m., U.K.
ప్రత్యేక అతిథులు : 1. శ్రీ సిద్దపురెడ్డి సూర్యప్రకాశరావు, ఖర్గపూర్, పశ్చిమ బెంగాల్
2. డా॥ కర్రి తారకేశ్వరరావు, ఖర్గపూర్, పశ్చిమ బెంగాల్
ఆత్మీయ అతిథులు : 1. శ్రీ పి. కన్నయ్య
జాతీయ సమన్వయకర్త, సమైక్య భారతి
2. ఆచార్య జి. యోహాన్ బాబు తెలుగు విభాగం, ఏ.యూ
3. ఆచార్య వెలమల సిమ్మన్న తెలుగు విభాగం, ఏ.యూ
వందన సమర్పణ : డా॥ బూసి వెంకటస్వామి తెలుగు విభాగం, ఏ.యూ.

సదస్సు సంచాలకులు
ఆచార్య జర్రా అప్పారావు
తెలుగు శాఖాధిపతి, తెలుగు విభాగం
ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం

సదస్సు కన్వీనర్
డా॥ బూసి వెంకటస్వామి
తెలుగు విభాగం
ఆంధ్ర విశ్వకళా పరిషత్, విశాఖపట్నం

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676